తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
8 మే 2024
సంపుటి : 01
సంచిక : 340
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# రైతుల జీవితాలు దుర్భరం చేశారు



- తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిన కెసిఆర్
- ఖర్చులు తగ్గించుకుని ముందుకు వెళుతున్నాం
- తెలంగాణ జాతిపిత అంటే కొండా లక్ష్మణ్, జయవంకర్‌లు మాత్రమే
- ఓటీవీ ఛానల్ ఇంటర్వ్యూలో రేవంత్ స్పష్టీకరణ

**తరంగాలు-హైదరాబాద్,**

బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టేశారని, ఐదేళ్ల వరకు కెసిఆర్ రుణమాఫీ చేయకపోవడంతో రైతులపై రెండింతల భారం పడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత రైతు రుణమాఫీ అని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి పొందేందుకే ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని, దుబారా ఖర్చులు తగ్గిస్తామని, అవినీతికి పాల్పడం అని అన్నారు. మంగళవారం రేవంత్ ఓ టివి చానెల్ లైవ్ లో మాట్లాడారు. కెసిఆర్ ఏమన్నా ఆయన మాటలకు విలువ లేదని, తెలంగాణ జాతిపిత అంటే కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొ.జయశంకర్ మాత్రమేనని, కెసిఆర్ పక్కా చౌకబారు రాజకీయ నాయకుడు అని, జాతిపిత అనే పదం కెసిఆర్‌కు సూట్ కాదు అని అన్నారు. కాంగ్రెస్ కు 14 సీట్లు వస్తే ఆ గొప్పతనం కెసిఆర్‌ది అనుకుంటే తమకు అభ్యంతరం లేదు అని, ప్రతిపక్ష నేతగా కెసిఆర్‌కు ఇవ్వాల్సిన గౌరవం ఇస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికలతో బిఆర్ఎస్ కుప్పకూలిపోతుందని, ఈ ఎన్నికల్లో జాతీయ పార్టీల మధ్య పోటీ ఉందని, పరోక్షంగా బిజెపిని గెలిపించడానికి బిఆర్ఎస్ ప్రయత్నిస్తోందన్నారు. తెలంగాణలో 14 ఎంపి సీట్లు కాంగ్రెస్ టా÷-గ్గ÷ట్ అని, 100 రోజుల పరిపాలన చూసే తీర్పు ఇవ్వాలని కోరుతున్నామని, 100 రోజుల్లోనే అన్నీ అయిపోవాలంటే ఎలా?

-మిగతా 2 లో



# కవిత, కేజ్రీవాల్‌లకు దక్కని ఊరట

- కస్టడీ పొడిగించిన కోర్టు
- కవితకు 14 వరకు..కేజ్రీవాల్‌కు 20 వరకు పొడిగింపు

**తరంగాలు-న్యూఢిలీ**

ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత, అరవింద్ కేజ్రీవాల్‌లకు రౌస్ అవెన్యూ కోర్టు జ్యుడిషియల్ కస్టడీ పొడగించింది. కవితకు ఈ నెల 14 వరకు, కేజ్రీవాల్‌కు 20 వరకు కస్టడీ పొడగించింది. ఢిల్లీ లిక్కర్ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీపై మంగళవారం విచారణ జరిగింది. లిక్కర్ పాలసీ ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత జ్యుడీషియల్ కస్టడీ ముగియడంతో కవితను కోర్టులో దర్యాప్తు సంస్థలు హాజరుపరిచాయి. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత జ్యుడీషియల్ కస్టడీ ముగిసింది. కవితను కోర్టు ముందు

-మిగతా 2 లో



# విజన్ ఉంటే చెప్పండి... డివిజన్ తేకండి

## -ట్విట్టర్ వేదికగా ప్రధాని మోడీకి కెటిఆర్ చురకలు

**తరంగాలు-హైదరాబాద్,**

ఈ దేశం కోసం ఏదైనా విజన్ ఉంటే చెప్పండి.. కానీ దయచేసి సమాజంలో డివిజన్ మాత్రం సృష్టించకండి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో యావత్ తెలంగాణ ప్రజల పక్షాన ట్విట్టర్ వేదికగా కొన్ని ప్రశ్నలు సంధించారు కేటీఆర్. ప్రధానిగా తెలంగాణ ప్రధాన హామీలను ఎందుకు మరిచారో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. దయచేసి

-మిగతా 2 లో

# అహ్మదాబాద్‌లో ఓటేసిన ప్రధాని మోడీ




- మూడోదశ పోలింగ్‌లో ఓటేసిన ప్రముఖులు
- ఓటు మక్కు వినియోగించుకున్న అమిత్ షా
- భార్యతో కలసి ఓటేసి గౌతమ్ ఆదానీ

**తరంగాలు-న్యూఢిల్లీ,**

సార్వత్రిక సమరంలో మూడో దశ పోలింగ్ మంగళవారం కొనసాగింది. ఈ విడతలో 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 93 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఓటింగ్ సాగింది. అత్యదికంగా బెంగాల్లో ఓటింగ్ నమోదయ్యింది. చెదురుముదురు ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే ప్రధాని మోదీ అహ్మదాబాద్‌లో ఓటేశారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని పోలింగ్ బూత్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆయన సతీమణి సోనాల్ షా, కుమారుడు, బీసీసీఐ కార్యదర్శి జైషా ఓటు హక్కు వినియోగించుకున్నారు. యూపీ గవర్నర్

-మిగతా 2 లో



# ఐదుజిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్,

తెలంగాణలో రాగల ఐదుజిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళవారం కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, జనగాం, భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటలకు 40-50 కిలోమీటర్ల వేగంతో

-మిగతా 2 లో

# మహిళలు ఉచిత ప్రయాణం తప్ప మరోటి లేదు

- కాంగ్రెస్, బిఆర్ఎస్ అబ్యర్థులెవరో తెలియదు
- ఇంత కలుషిత రాజకీయాలు గతంలో ఎప్పుడూ చూడల
- మల్కాజిగిరి భాజపా ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్



**తరంగాలు-హైదరాబాద్,**

లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే కాంగ్రెస్, భారాస అభ్యర్థులు ప్రజలకు తెలియదని.. వాళ్లకు డిపాజిట్లు దక్కే అవకాశం లేదని మల్కాజిగిరి భాజపా ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన 'మీట్ ద ప్రెస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏ సర్వే సంస్థకూ

-మిగతా 2 లో

# కాంగ్రెస్‌కు ఓటేస్తేనే ప్రజలకు రక్షణ

- ప్రమాదంలో పడ్డ ప్రజాస్వామ్యం
- రిజర్వేషన్ల రద్దు కుట్రను ఎస్సీఎస్టీలు అడ్డుకోవాలి
- కాంగ్రెస్‌కు ఓటేసి బిజెపి కుట్రలకు అడ్డుకట్ట వేయాలి
- జెపి ముసుగేసుకున్న కెసిఆర్‌తో లాభం లేదు
- మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క హెచ్చరిక

**తరంగాలు-హైదరాబాద్,**

రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను తొలగించేందుకు భాజపా యత్నిస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. రిజర్వేషన్లను తొలగించేందుకే 400 సీట్లు కోరుతున్నారన్నారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పెద్దలు అమలు చేసుకుంటూ వచ్చారని వివరించారు. దాని ద్వారానే దళితులు, గిరిజనులకు అవకాశాలు వచ్చాయని తెలిపారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో సంపద, వనరులు, అధికారం కొద్దిమంది చేతుల్లోనే నలిగిపోతోంది. జనాభా దామాషా ప్రకారం ప్రజలు వనరులు పొందలేకపోతున్నారు. దాని ప్రకారం వనరులను మేం సమానంగా పంచుతాం. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కులగణన చేపడతాం అని వివరించారు. అవసరమైతే రిజర్వేషన్ల శాంత పెంచే ప్రయత్నం చేస్తామని అన్నారు. కానీ ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు తొలగించేందుకు భాజపా ప్రభుత్వం కుట్ర చేస్తోందని, దేశంలోని 90 శాతం ప్రజల హక్కులు కాలరాసేందుకు చూస్తున్నారని విమర్శించారు. హక్కులను కాపాడుకునేందుకు ఓటు

-మిగతా 2 లో



# కవిత, కేజ్రీవాల్‌లకు దక్కని ఊరట

(మొదటి తరువాయి)

అధికారులు హాజరు పరిచారు. ఢిల్లీ లిక్కర్ ఈడి కేసులో కవితకు మే 14 వరకు జ్యుడీషియల్ కస్టడీ పొడగించింది. వారం రోజుల్లో కవితపై చార్జ్ షీట్‌ను దాఖలు చేస్తామని కోర్టుకు ఈడీ అధికారులు వెల్లడించారు. కవిత జ్యుడీషియల్ కస్టడీ అంశంపై జడ్జి కావేరి బవేజా విచారణ జరుపుతున్నారు.ఈ కేసు దర్యాప్తు పురోగతిని కోర్టుకు వివరించి కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడిగించాలని కోర్టుకు ఈడీ, సీబీఐ అధికారులు కోరారు. లిక్కర్ పాలసీ కేసులో కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడిగించాలని సీబీఐ, ఈడీ అధికారులు కోరారు. జైలులో కవితకు 10 పుస్తకాలు అనుమతించాలని కోర్టును కవిత న్యాయవాది నితీష్ రానా కోరారు. కోర్టులో కవితను 15 నిముషాల పాటు కలిసేందుకు కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని కోర్టును కవిత న్యాయవాది కోరారు.కోర్టు లాకప్‌లో కవితకు తన భర్త తెచ్చిన ఆహారం తినేందుకు అనుమతించాలని కోర్టును నితీష్ రానా కోరారు. జైలులో కవితకు ఇచ్చే ఇంటి భోజనం 10–15 మంది పోలీసులు చెక్ చేసిన తర్వాత పాడు చేసిన ఆహారాన్ని అందిస్తున్నారని.. అలా కాకుండా డాక్టర్ జైలు అధికారి చెక్ చేసి కవితకు అందించాలని కోర్టును కవిత న్యాయవాది కోరారు. కవిత ఇంటి భోజనం వద్దన్న తర్వాత మళ్లీ ఎందుకు అడుగుతున్నారని జడ్జి ప్రశ్నించారు. కవితకు ఇంటి భోజనం అందించే అంశంపై జైలు సూపరింటెండెంట్‌ను వివరణ కోరతామని జడ్జి అన్నారు. ఇకపోతే ఇదే కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు మరోసారి చుక్కెదురైంది. ఈ కేసులో కేజ్రీవాల్‌కు కస్టడీని మరోసారి పొడగించింది కోర్టు. మంగళవారంతో కేజ్రీవాల్ జ్యూడీషియల్ కస్టడీ ముగిసింది. దీంతో అధికారులు ఆయన్ను తీహార్ జైలు నుంచి రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. విచారించిన ధర్మాసనం.. కేజ్రీవాల్‌కు మే 20వ తేదీ వరకు కస్టడీని పొడగించింది. దీంతో కేజ్రీవాల్ మరో 14 రోజులు జైల్లోనే ఉండాల్సి ఉంటుంది. లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మార్చి 21న అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి పలు దఫాలుగా కోర్టుకు ఆయనకు జ్యూడీషియల్ కస్టడీని పొడగిస్తూ వస్తోంది కోర్టు. తాజాగా కస్టడీ ముగియగా.. ధర్మాసనం మరోసారి కేజ్రీవాల్‌కు కస్టడీని పొడగించింది. ఇదిలాఉంటే.. తనను ఈడీ అరెస్ట్ చేయడంపై సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మధ్యంతర బెయిల్ పిటిషన్ ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు కేజ్రీవాల్. దీనిపై విచారించిన సుప్రీం ధర్మాసనం.. కేజ్రీవాల్‌కి కీలక సూచనలు చేసింది. లోక్‌సభ ఎన్నికల వేళ ఓ పార్టీ అధినేతగా ఆయన ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది. బెయిల్ మంజూరు చేస్తే ముఖ్యమంత్రిగా అధికారిక బాధ్యతలు నిర్వర్తించొద్దని సూచించింది. బెయిల్‌పై విడుదలయ్యాక ౯ ÷ల్లైపై సంతకాలు కూడా చేయొద్దని సూచించింది. అయితే లిక్కర్ స్కాం కేసుపై ఇంకా వాదనలు జరుగుతున్నాయి.

# అహ్మదాబాద్‌లో ఓటేసిన ప్రధాని మోడీ

(మొదటి తరువాయి)

ఆనందీబెన్ పటేల్, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ క్రమంలో సీఎం భూపసేంద్రపటేల్ అందరితోపాటు లైన్లో నిల్చోగా.. గత ఏడాది బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన ఆయన కుమారుడు అనుజ్ పటేల్ వీల్‌ఛైయిర్‌లో వచ్చి ఓటేశారు. అలాగే ఆదానీ దంపతులు కూడా క్యూలో వచ్చి ఓటేశారు. మహమ్మద్‌పురా ప్రైమరీ స్కూల్‌లో ఉన్న పోలింగ్ బూత్‌లో ఆయన ఓటేశారు. ఇవాళ దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో 93 సీట్లకు మూడవ దశ లోక్‌సభ పోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఓటేసిన తర్వాత అదానీ మీడియాతో మాట్లాడారు. తన ఫ్యామిలీతో కలిసి ఓటింగ్‌లో పాల్గొన్నట్లు చెప్పారు. ఓటేయడం గర్వంగా ఉందన్నారు. ప్రతి పౌరుడు ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్‌లో పాల్గొనాలని ఆయన కోరారు. భారత్ ప్రగతి దిశగా ముందుకు వెళ్తోందని, మరింత ముందుకు వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎలక్షన్ రోజుకు ఉన్న ప్రాముఖ్యత గురించి



మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో జరిగే అతిపెద్ద పండుగ ఇదే అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక ఓటు శక్తివంతమైందని ఆయన తన ట్వీట్‌లో తెలిపారు. భారత భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఓటును వేయాలని ఆయన కోరారు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, భాజపా విదిశ అభ్యర్థి శివరాజ్ సింగ్ చౌహాన్ కుటుంబం ఓటింగ్‌లో పాల్గొంది. సినిమా ఇండస్ట్రీకి చెందిన రితేశ్ దేశ్‌ముఖ్, ఆయన భార్య జెనీలియా, ఆయన సోదరుడు, కాంగ్రెస్ ఎమ్మెల్యే ధీరజ్ దేశ్‌ముఖ్.. లాతూర్‌లో ఓటేశారు. కేంద్రమంత్రులు మన్‌సుఖ్ మాండవీయ, ప్రహ్లాద్ జోషి, జ్యోతిరాదిత్య సింధియా, జామ్‌నగర్ భాజపా ఎమ్మెల్యే రివాబా జడేజా, ఎన్‌సీపీ–ఎస్‌సీపీ బారామతి అభ్యర్థి సుప్రియా సూలే, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ కుటుంబం, ఎన్‌సీపీ–ఎస్‌సీపీ చీఫ్ శరద్ పవార్, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప కుటుంబం, కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బెంగాల్లో చెదురుముదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా సాగింది.

# కాంగ్రెస్‌కు ఓటేస్తేనే ప్రజలకు రక్షణ

(మొదటి తరువాయి)


ద్వారా హస్తం పార్టీని నిలబెట్టుకోవాలి. కాషాయ పార్టీకి ఓటు వస్తే భవిష్యత్తు లేకుండా పోతుంది. ఆ పార్టీ హయాంలో దేశ ప్రజాస్వామ్యం పెను ప్రమాదంలో పడింది. ఆర్ఎస్ఎస్ దేశం కోసం పోరాటం చేస్తున్నట్లు నటిస్తోంది. రాష్ట్రంలో భాజపాకు స్థానం లేకుండా చేయాలి. దేశంలో ఆ పార్టీ అధికారంలోకి రాకుండా బలహీన వర్గాలు కృషి చేయాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రిజర్వేషన్లు ఎత్తివేయడం లక్ష్యంగా బీజేపీ ప్రయత్నం చేస్తోందని, అందువల్ల ప్రజలు అప్రమత్తం కావాలని భట్టి విక్రమార్క అన్నారు. నాలుగు వందల సీట్లు వస్తే రాజ్యంగాన్ని మార్చాలని బీజేపీ చూస్తోందన్నారు. 'సంపద పెంచుతాం.. పంచుతాం' ఇదే కాంగ్రెస్ నినాదమని తెలిపారు. కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇవ్వగానే బీజేపీ కుట్రలు మొదలు పెట్టిందని భట్టి విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్టామన్నారు. దేశంలో అధికారంలోకి రాగానే మా ప్రభుత్వం కులగణన చేస్తుందని తెలిపారు. బిజెపితో ఉన్న ప్రమాదాన్ని గుర్తించి .. రిజర్వేషన్లు కాపాడుకునేందుకు ఎస్సీ, ఎస్టీ ,బీసీ లు కాంగ్రెస్‌కు ఓటు వేయాలని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యంగం ప్రమాదంలో ఉందన్నారు. దేశంలో భయానక పరిస్థితులు ఉన్నాయన్నారు. కేసీఆర్, బీజేపీ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు బీజేపీ చేస్తున్న అన్యాయానికి కేసీఆర్ మద్దతు ఇస్తున్నారన్నారు. కేసీఆర్, బీజేపీ ముసుగు తీసేసి మాట్లాడితే మంచిదన్నారు. మోదీ ప్రధాని అయిన నాటి నుంచే రిజర్వేషన్లు ఎత్తేసే కుట్ర మొదలైందన్నారు. భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ నేతలు బహిరంగంగా చెబుతున్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో గుమ్మడికాయల దొంగ.. అంటే భుజాలు తడుముకున్నట్లు కేసీఆర్ పరిస్థితి ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో మా పార్టీ 14 సీట్లు గెలుపు పక్కా అని పేర్కొన్నారు. బిజెపి ప్రజల హక్కులను తొక్కి పెట్టాలని చూస్తోందని

# కాంగ్రెస్ ఎప్పుడూ రైతుపక్షపాతి

-అనుకున్న వజధంగా రైతుభరోసా విడుదల
-నష్టపోయిన రైతులకు నిధులు జమ
-నిజాం షుగర్స్ తెరిపించే బాధ్యత మాదే
-బిజెపి కుట్రలను కనిపెట్టి ఓటేయాలి
-కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి పిలుపు

తరంగాలు-నిజామాబాద్,

ఇచ్చిన హామీలు నెరవేర్చదని బిజెపి రుజువు చేసిందని నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు కొత్తగా 400 సీట్ల నినాదం ఎత్తుకుందని అన్నారు. దీనివెనక పెద్ద మతలబు ఉందని, రిర్వేషన్లు రద్దు చేసే కుట్రలకు బిజెపి తెరతీసిందని అన్నారు. జిల్లాలో ఆయన పలు ప్రాంతాల్లో ప్రచాం చేపట్టారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా పడిందన్నారు. పంటపరిహారం నిధులు కూడా మంజూరయ్యాయని అన్నారు. తెలంగాణ ప్రజలు మార్పును కోరారని వారు కోరిన విధంగా తాము మార్పు చేసి చూపెడతామని త్వరలోనే నిజాం షుగర్స్ కర్మాగారాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. అధికారంలోకి వచ్చి 60 రోజుల్లోపే ఇచ్చిన హామీ మేరకు నిజాం షుగర్స్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమిటీని వేశారని, ఆ పనిని తాము ప్రారంభించామని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే ముఖ్యమన్నారు. నిజాం షుగర్స్ కర్మాగారంపై కాంగ్రెస్ స్పష్టతతో ఉందని,గతంలో సైతం 2014, 18 సంవత్సరంలో తాము ప్రజలకు చెప్పామని, కానీ ప్రజలు నమ్మలేదని అన్నారు. అయినా ఓపిక పట్టామని, ఈ పర్యాయం ప్రజలు ఆదరించి ఓట్లు వేశారని అందుకే నిజాం షుగర్స్‌ను ప్రారంభిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ



ఎన్నికల్లో ఆరు గ్యారంటీలకు హామీ ఇచ్చిందని, ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేశామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లిందని, రేవంత్ ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం పనులను చేపడుతూ ముందుకు వెళుతున్నదని అన్నారు. కర్మాగారం ప్రారంభించాక నష్టాలు రాకుండా చూసేందుకు దిగుబడులు పెంచాలని, నాణ్యమైన విత్తనాలను తీసుకురావాలని, ఈ అంశంపై వ్యవసాయ శాఖ నిపుణులతో చర్చిస్తామన్నారు. బిఆర్ఎస్ పాలనలో గుట్టలు, కొండలు, రియల్ ఎస్టేట్ భూములకు రైతు బంధును ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి రైతుల గురించి ఏరోజు ఆలోచించలేదని, నిజాం షుగర్స్‌పై బిజెపి ఇప్పటికీ స్పందించడం లేదని విమర్శించారు.

# రైతుల జీవితాలు దుర్భరం చేశారు

(మొదటి తరువాయి)

అని రేవంత్ అడిగారు. తాము అధికారంలోకి వచ్చిన 150 రోజుల్లో కేవలం 100 రోజులు మాత్రమే తాము పరిపాలన చేశామని, డిసెంబర్ 7వ తేదీన బాధ్యతలు చేపడితే, మార్చి 17వ తేదీ నుంచి ప్రభుత్వ వ్యవస్థలన్నీ ఇసి పరిధిలోకి వెళ్లిపోయాయని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 6 గ్యారెంటీల్లో 5 గ్యారెంటీలను అమలు చేశామన్నారు. తెలంగాణలో చీరలు, లంగలు, బనియన్, డ్రాయర్ల భాష కొనసాగుతోంది. తెలంగాణ ప్రజలకు ఈ భాష నుంచి విముక్తి ఉందా..? లేదా..? అని సీఎం రేవంత్ రెడ్డిని మీడియా ప్రతినిధి అడిగారు. రేవంత్ స్పందిస్తూ.. ప్రాబ్లం మీ దగ్గరే ఉంది. మిమ్మల్ని ఒకరిద్దరిని జైలుకు పంపిస్తే కానీ సమస్య పరిష్కారం కాదు. ఇట్ల మాట్లాడగానే వాటిని ప్రసారం చేయకుండా బ్యాన్ చేయాలి. ఇలా మాట్లాడే వారిని చూపించడం బంద్ చేయాలి. సోషల్ రెస్పాన్సిబిలిటీ మీ మీద ఎక్కువ ఉంది. పొలిటికల్ రెస్పాన్సిబిలిటీ మాది. పొలిటికల్ యాంబీషన్స్ మాకు ఉంటాయి. సామాజిక బాధ్యత అమలు చేయాల్సినోళ్లు మీరు. అలాంటి భాష మాట్లాడే వారి ప్రసంగాలను నియంత్రించాలి లేదా నిషేధించాలి. అప్పుడే ఈ సమాజానికి బాధ తప్పుద్ది అని రేవంత్ సమాధానం ఇచ్చారుద

# విజన్ ఉంటే చెప్పండి... డివిజన్ తేకండి

(మొదటి తరువాయి)

పవిత్రమైన ఈ నేలపై విషం చిమ్మకుండా, దశాబ్దాకాలంలో ఏం చేశారో చెప్పి ఓట్లు అడగాలని సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంపై ప్రజల సాక్షిగా ప్రమాణం చేసి.. అదే రాజ్యాంగాన్ని అందరి కళ్లముందే కాలరాయకండి అని సూచించారు. రెచ్చగొట్టే రాజకీయాలకు.. ఇక్కడ ఓట్లు పడవు.. ఎందుకంటే.. ఇది తెలంగాణ గడ్డ.. ప్రజా చైతన్యానికి అడ్డా అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఐదుజిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

(మొదటి తరువాయి)

ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. మరికొన్ని జిల్లాల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదిలాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ అయ్యింది. బుధవారం పలుచోట్ల తేలికపాటి చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. 9న ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలతో పాటు మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాలో వర్షాలు పడుతాయని పేర్కొంది. గురు, శుక్రవారాల్లోనూ పలు చోట్ల ఈదురుగాలులతో వానలు పడే అవకాశాలున్నాయని వాతావరణశాఖ వివరించింది.

# మహిళలు ఉచిత ప్రయాణం తప్ప మరోటి లేదు

(మొదటి తరువాయి)

అందని ఫలితాలు మల్కాజిగిరిలో వస్తాయని తెలిపారు. మైనారిటీలు కూడా భాజపాకు ఓటు వేస్తామని చెబుతున్నారన్నారు. తన ఇరవై ఏళ్ల రాజకీయ జీవితంలో ఇప్పుడున్న కలుషిత రాజకీయాలను చూడలేదని వ్యాఖ్యానించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్పితే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. కాళేశ్వరం అవినీతిపరులపై చర్యలు తీసుకోకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తోంది. ఈ ప్రభుత్వంలోనూ ఫోన్ ట్యాపింగ్ జరుగుతోంది. ఎన్నికల్లో ఓట్లు పడవని తెలిసి ఇప్పుడు రైతు భరోసా నిధులు విడుదల చేశారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు ప్రారంభమయ్యాయి. హస్తం పార్టీకి ఓటు వేస్తే కేంద్రంలో ఒరిగేది ఏమీ లేదు. రేవంత్ రెడ్డి వీడియో, ఆడియోలు మార్ఫింగ్ చేసి కేసీఆర్‌ను మించిపోయారు. నాలుగు నెలల్లోనే ఆయన అబద్దాలకోరని అర్థమైంది. బీసీ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించింది ప్రధాని మోదీ. భాజపా రిజర్వేషన్లు తొలగిస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇండియా కూటమిలో ఎవరు ప్రధాని అవుతారనే అంశంపై స్పష్టత లేదు. సంకీర్ణ రాజకీయాలకు కాలం చెల్లింది.. రాహుల్ గాంధీ ప్రధాని కాలేరు' అని ఈటల రాజేందర్ అన్నారు.

# కాంగ్రెస్ వస్తే మళ్లీ బాంబుల మోత

## -అన్నామలైతో కలసి సంగారెడ్డిలో రఘునందన్ బైక్ ర్యాలీ



తరంగాలు-సంగారెడ్డి,

ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు కు మద్దతుగా తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై మంగళవారం సంగారెడ్డిలో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ వస్తే అయోధ్య స్థానంలో మళ్లీ బాబ్రీ మసీదు కడతారని, మళ్లీ దేశమంతా బాంబులు పేలుతాయని అన్నారు. అదే బీజేపీ అధికారంలోకి వస్తే కేవలం దీపావళికి మాత్రమే బాంబులు పేలుతాయన్నారు. బీజేపీ నుంచి రాజకీయం మొదలు పెట్టిన జగ్గారెడ్డి బీజేపీ లేదని మాట్లాడుతున్నారని, సంగారెడ్డి హిందువుల అడ్డ అని పేర్కొన్నారు. అయోధ్య ప్రారంభానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. జగ్గారెడ్డి తల్లిపాలు తాగి రొమ్ము గుద్దుతున్నారని, సంగారెడ్డిని జగ్గారెడ్డి బహిష్కరించడం కాదు.. ప్రజలే జగ్గారెడ్డిని బహిష్కరించారని రఘునందన్‌రావు వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్ తోనే దేశం అభివృద్ధి చెందుతుంది





**తరంగాలు ప్రతినిధి/హనుమకొండ**

వరంగల్ పార్లమెంట్ సమావేశంలో భాగంగా మంగళవారం పరకాల నియోజకవర్గం నడికుడ మండల పరిధిలోని పలు గ్రామాల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం చర్లపల్లి లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ రేవూరి ప్రకాశ్ రెడ్డి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మడి సాంబయ్య, హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వరంగల్ వెస్ట్ నియోజకవర్గంలో జరగబోయే ముఖ్యమంత్రి మీటింగ్ సందర్భంగా 53వ డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ రామకృష్ణ డివిజన్ నాయకులతో జన సమీకరణ గురించి చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన అభిమాన ఎమ్మెల్యే, పేదల పెన్నిధి, సీనియర్ అయినా రేవూరి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ను గెలిపించాలని కోరారు. శాసనసభ ఎన్నికల్లో ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్తలు ఎలాగైతే కష్టపడి పనిచేశారో అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కష్టపడుతూ పార్లమెంట్ అభ్యర్థుల గెలుపు కై ప్రతి ఒక కార్యకర్త ,నాయకులు అత్యధిక మెజారిటీతో గెలిపించే దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ సందర్భంగా మహిళా సోదరీమణులు గడపగడపకు బొట్టుపెడుతూ గత ప్రభుత్వం చేసిన అన్యాయాలు క్రమాల గురించి తెలియజేస్తూ గడపగడప కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్యకర్తలు ఇంకొంచెం ఉత్సాహంతో కార్యక్రమాలు ఊరు ఊరంతా నిర్వహించి బిజెపి, టిఆర్ఎస్ చేసిన అక్రమాల గురించి వారు మనకు చేసిన అన్యాయం మనకు జరిగిన దోపిడి గురించి ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,మైనారిటీ వర్గాలను వారికి జరిగిన అన్యాయం గురించి వివరిస్తూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన పథకాల గురించి వివరిస్తూ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో దాదాపు 15 సీట్లు గెలిపించుకునే విధంగా అందరూ ముందుకు సాగాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయాలని,రాహుల్ గాంధీ నీ ప్రధానమంత్రి చేసి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ తల్లి రుణం తీర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఆరూరి సాంబయ్య,చర్లపల్లి గ్రామ సర్పంచ్ తిరుపతి రెడ్డి ,పార్టీ ప్రెసిడెంట్ చాలా రవీందర్ రెడ్డి, బ్లాక్ ప్రెసిడెంట్ చిన్ని, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ సాంబయ్య,మండల సమన్వయ కమిటీ రవీందర్ యాదవ్,అంజిరెడ్డి ,రవీందర్ రెడ్డి, ప్రతీప్ రెడ్డి, నార్లపూర్ ప్రెసిడెంట్ ఓరుగంటి రాజు, వరి కోల్ ప్రెసిడెంట్ రమేష్ , వెంకటేశ్వర పల్లి ప్రెసిడెంట్ రఘు, నాడి కూడా మండల అధ్యక్షుడు దేవేందర్ గౌడ్, జిల్లా నాయకులు పొన్నం మహేష్ గౌడ్ ,నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీని ఓడిస్తేనే దేశానికి రక్షణ

**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసరావు**



**తరంగాలు ప్రతినిధి/హనుమకొండ**

రాజ్యాంగం. రక్షింపబడాలన్నా, ప్రజాస్వామ్యం పరిరక్షించాబడాలన్నా కేంద్రంలో బీజేపీని సాగనంపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో నవచేతన ప్రచురించిన 'మోడీ పాలనలో ప్రజాస్వామ్యం విధ్వంసం' అన్న పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒకే దేశం, ఒకే చట్టం అంటూ ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్ష తరహా పాలనకు ప్రయత్నిస్తున్నారని, దేశాన్ని హిందూ దేశంగా మార్చి మనువాద రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు కుట్ర చేస్తున్నారని అన్నారు. నేడు దేశంలో అవినీతి పరులంతా బీజేపీ లోనే ఉన్నారని, విపక్షాల నాయకులను ఈడీ, సీబీఐ, ఐటీ లను ప్రయోగించి లొంగదీసుకుని బీజేపీ లోకి చేర్చుకుని క్లీన్ చీట్ ఇస్తున్నారని అన్నారు. వీటి నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకే రామాలయం, సీఏఏ, హిందూత్వం పేరుతో ప్రజలను మభ్యపెటుతున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత దళితులు, మైనార్టీ వర్గాలపై దాడులు పెరిగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్**



**తరంగాలు / కురవి**

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. సందర్భంగా జిల్లా సిరోలు మండలం పలు గ్రామంలో నిర్వహించిన పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే, పాల్గొన్నారు.

## ఇటీవల మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**తరంగాలు / నరసింహుల పేట**



నరసింహుల పేట మండలంలో రామన్నగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన కలగూర శ్రీరాములు కుటుంబాన్ని పరామర్శించ డం జరిగినది డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ గారి ఆదేశాల మేరకు కుటుంబానికి శ్రీమతి శ్రీ కొండ్రెడ్డి విజయ ఎల్లారెడ్డి 50 కేజీల బియ్యం మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ తరఫున నిత్యవసర సరుకులు ఇచ్చి వారి కుటుంబాన్ని ఓదార్చడం జరిగినది ఈ కార్యక్రమం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎండి మహబూబ్ ఖాన్, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుండా గాని వెంకన్న గౌడ్, మాజీ సర్పంచ్ బేతమల్ల వెంకన్న, బేత మల్ల వెంకట నర్సు జంగం యాదగిరి, దేశపాక వెంకన్న, ఎల్లయ్య, ఏర్పుల శంకర్ పొదిల్లా మల్లయ్య, కొత్త జనార్దన్ రెడ్డి,కొండ్రెడ్డి శ్రీనివాస్, రెడ్డి, సుధాకర్ రెడ్డి, రంగయ్య దుండి సారయ్యా తదితరులు పాల్గొన్నారు

## ఆమనగల్లు లో ముమ్మరంగా భారాస ప్రచారం

**-15 వ వార్డులో పాల్గొన్న భారాస సీనియర్ నాయకులు ఎంగలి రఘు**

**తరంగాలు-ఆమనగల్లు**



ఆమనగల్లు పట్టణంలో భారస నాగర్ కర్నూల్ లోక్ సభ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా ముమ్మరంగా ప్రచారం చేశారు స్థానిక 15 వ వార్డులో జరిగిన ప్రచారం కార్యక్రమాల్లో ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎంగలి రఘు పాల్గొని ప్రతి ఇంటికి తి8గుతూ ఓటు అభ్యర్థించారు మన సమస్యలు గురించి పార్లమెంట్లో ప్రస్తావించాలంటే అవి పరిష్కరించాలంటే ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కు కారు గుర్తుపై వోట్ వేసి గెలిపించాలని కోరారు ప్రచార కార్యక్రమంలో శ్రీను, యాదగిరి, రాజు, తదితర భారస నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ తప్పిదాలతోనే నేడు నీటి కష్టాలు

-గత ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టినా ఇంకా తీరు మారలే
-బీఆర్ఎస్, బీజేపీ లకు ఈసారి బుద్ధి చెప్పాలి
-రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి
-ఆర్ ఆర్ ఆర్ మెజారిటీని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం చింతకాని/ముదిగొండ**

నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన తప్పిదాలతోనే నేడు సామాన్య ప్రజలు, రైతులు నీటి కష్టాలు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మధిర నియోజకవర్గం లోని చింతకాని, ముదిగొండ మండల కేంద్రాలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి రోడ్ షో నిర్వహించారు. ప్రధాన సెంటర్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ వచ్చింది కష్టాలు వచ్చాయని అంటున్నారని.. రైతులకు ఇబ్బంది వచ్చింది అని కేసీఆర్ దుష్ప్రచారం చేయిస్తున్నాడని విమర్శించారు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు కట్టిన కాళేశ్వరం కుంగి పోయి నీళ్ళన్నీ కిందకు పోయాయనీ తెలిపారు. 39 వేల కోట్లు ఖర్చుపెట్టి మిషన్ భగీరథ చేపట్టారని, నీటి నిల్వ కు భిన్నంగా పనులు జరిగి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. కమీషన్ల కోసం కక్కుర్తి పడి నీళ్లు రాకుండా చేసింది కేసీఆర్ కదా అని ప్రశ్నించారు. తెలంగాణా లో మంచినీరు, కరెంటు, రైతు రుణమాఫీ ఇవ్వాలనేది తమ ప్రభుత్వం లక్ష్యం అని తెలిపారు.

**మోదీకి విదేశాలు తప్ప ప్రజలు అక్కర్లేదు**

గడిచిన పది సంవత్సరాల్లో దేశాన్ని పాలించిన ప్రధాని మోదీ తరచూ విదేశాలు తిరిగి ప్రజల కష్టాలు మర్చిపోయారని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ఇచ్చింది ఏమీలేదనీ తెలిపారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలను కేంద్రం ఏ ఒక్కటీ నెరవేర్చలేదనీ అన్నారు. కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీపై ఆయన అవాకులు చెవాకులు పేలుతున్నారనీ.. ఇప్పటికైనా తీరు మార్చుకోవాలన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ మూడోసారి ప్రధానమంత్రి కావాలని ఉవ్విళ్లూరుతున్నాడనీ, ప్రజలు అలా జరగబోనివ్వరని తెలిపారు. ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

**మా ప్రాజెక్టులతోనే కేసీఆర్ కరెంట్ ఇచ్చాడు..: భట్టి**

కాంగ్రెస్ పార్టీ వస్తే కరెంటు ఉండదని చెపుతున్నారనీ, కేసీఆర్ పదేళ్లు పాలన చేసినప్పుడు కూడా ఆ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టు లతోనే కరెంటు ఇచ్చాడని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ రాష్ట్ర సంపద ప్రజలకే పంచాలని ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఎన్నికల అనంతరం ఇందిరమ్మ ఇళ్ల కోసం నిధులు మంజూరు చేస్తాం అని ప్రకటించారు. బీజేపీ, బీఆర్ ఎస్ కు ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. అందరూ.. హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీపీఐ, సీపీఎం రాష్ట్ర నేతలు బాగం హేమంతరావు, పోతినేని సుదర్శన్, పొన్నం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా పని చేస్తా...

-నాపై పోటీ చేసే వారు వరంగల్ కి చెందిన వారు కాదు....
- మీ బిడ్డను ఆశీర్వదించండి...
-బిజెపి ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్...

**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ**



నేను వరంగల్ జిల్లా రైతు బిడ్డన మీ వాడిని ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి మీలో ఒకడిగా ఉంటూ మీ కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ అండగా ఉంటున్న వాడిని కాబట్టి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. మంగళవారం హన్మకొండ బాల సముద్రం వద్ద ఉన్న కాకతీయ కూరగాయల సముదాయాన్ని మంగళవారం ఉదయం సందర్శించి, కూరగాయల రైతులను, కూరగాయలు అమ్మే వారిని కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా పనులు చేస్తాను తనను దీవించండి ఎప్పుడూ అందరికీ అందుబాటులో ఉండి, ఏ కష్టమొచ్చినా ఆదుకునే తనను ఈ ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. నా మీద పోటీ చేస్తున్న ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థి ది గుంటూరు, బిఆర్ఎస్ అభ్యర్థి ది కరీంనగర్ నుంచి తీసుకువచ్చి పోటీకి పెట్టారని, నేను మీ వాడినని,ఈ జిల్లా బిడ్డనని పేర్కొన్నారు. నన్ను పార్లమెంట్ కు పంపితే పార్లమెంట్ సాక్షిగా జిల్లా గొంతుకనై మోడీ ప్రభుత్వం, నేను ఒకడిని అయ్యి కేంద్ర ప్రభుత్వ నిధులు తెచ్చి ఎంతో అభివృద్ధి చేస్తానని చెప్పారు. నన్ను ఆశీర్వదించి, పార్లమెంట్ పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మరావు, హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత ద్రోహులకు ఓట్లేయొద్దు

-వరంగల్ స్వతంత్ర ఎంపి అభ్యర్థి మంద నరేష్



**తరంగాలు / పాలకుర్తి**

ఎస్సీ రిజర్వుడు పార్లమెంట్ నియోజకవర్గమైన వరంగల్ లోక్ సభకు పోటీచేస్తున్న దళిత ద్రోహుల అభ్యర్థి పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు ఓట్లు వేయొద్దని వరంగల్ లోక్ సభ స్వతంత్ర అభ్యర్థి మంద నరేష్ ఓటర్లకు పిలుపునిచ్చారు. మంగళవారం పాలకుర్తి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య తండ్రయిన శ్రీహరి పచ్చి దళిత ద్రోహి అని సమాజం గుర్తించిందన్నారు. ఆయన ఏ పార్టీలో ఉన్నా తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ ఒక్క దళిత నాయకుణ్ణి ఎదుగనీయకుండా అణగదొక్కాడని విమర్శించారు. ఆయన వారసత్వాన్ని పుణికిపుచుక్కున్న కావ్య దళిత ద్రోహి అన్నారు. దళితుణ్ణి ముఖ్యమంత్రి చేస్తానన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాటతప్పి ఆయన, ఆయన పార్టీ దళిత ద్రోహిగా నిలిచిందాన్నారు. మనుధర్మంతో హిందుత్వ పార్టైన బీజేపీకి ఓటేస్తే దళితుల రిజర్వేషన్లు రద్దయ్యే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. స్వతంత్ర వరంగల్ పార్లమెంట్ చరిత్రలో ఎన్నికైన ఎంపీలు దళిత వర్గాలకు ఏమాత్రం అభివృద్ధి, సామాజిక న్యాయం సమకూర్చలేదని విమర్శించారు. కేయూలో రీసెర్చ్ స్కాలర్గా, దళిత ఉద్యమ, సామాజిక ఉద్యమ కారుడినైనా నేను ఈ లోక్ సభ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్నానని తన గుర్తు కూలర్ పై ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నేను గెలిస్తే దళిత, బహుజనుల హక్కుల, సమగ్రాభివృద్ధి సాధనకు కృషి చేస్తానని బలంగా హామీ ఇచ్చారు.

# పాలకుర్తి నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీకి ఎదురు దెబ్బ

**-మడిపల్లి గ్రామం నుండి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామ సహాయం క్రిష్ణ కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో 2000 మంది తో కాంగ్రెస్ పార్టీలో చేరిక**



**తరంగాలు న్యూస్ తొర్రూరు...**

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మడిపల్లి మాటేడు కంటాయాపాలెం గ్రామాల నుండి 2000 మంది బిఆర్ఎస్ కార్యకర్తలతో మడిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ముఖ్య నేత అయినటువంటి రామ సహాయం క్రిష్ణ కిషోర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు.కండువా కప్పి ఆహ్వానించిన పాలకుర్తి ఎమ్మెల్యే అనుమాండ్ల యశస్వినిరెడ్డి. పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులను చూసి వరంగల్ ఎంపీగా నిలబడ్డ కడియం కావ్య గారికి ఓటు వేసి రాహుల్ గాంధీ ప్రధాని చేయడంలో మరియు రాబోయే అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను అమలు చేసే విధానాన్ని చూసి కాంగ్రెస్ ప్రభుత్వం వైపు ప్రజలందరి దృష్టి మళ్ళిందని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండడం అదృష్టంగా భావిస్తున్నారని కొనియాడారు.ఇప్పుడు మనం రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడం కోసం వరంగల్ ఎంపీగా నిలబడ్డ కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరినటువంటి రామ సహాయం క్రిష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలుపరూస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మా గ్రామాలను ఇంకా అభివృద్ధి పదంలో నిలబెట్టడానికి నా సహాయార్థం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని ప్రజలకు మరెన్నో అభివృద్ధి పనులు చేసిపెట్టాలనే సంకల్పంతోనే మా గ్రామాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ వైపు తీసుకురావడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులను చూసి కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఆశిస్తున్నాము, అందుకోసం మేము మా ప్రజలు వరంగల్ ఎంపీ స్థానాన్ని అధిక మెజారిటీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు.

# మోసపోతే గోసపడుతాం...





**-ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి...**

**తరంగాలు ప్రతినిధి/రాయపర్తి**

గత 15 సంవత్సరాలుగా మోసిపోతూనే ఉన్నాం, మళ్ళీ మోసపోతే గోసపడుతామని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి అన్నారు. మంగళవారం రాయపర్తి మండల పరిధిలోని కేశవాపురం, ఎర్రకుంటా తండా, జింకురాం తండా, గ్రామాలలో ఎమ్మెల్యే యశస్విని ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల నేపత్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ దొంగ హామీలతో 10 సంవత్సరాలు దేశాన్ని మోసం చేసిందని మండిపడ్డారు.మళ్ళీ మాయమాటలు చెపుతూ ప్రజల మధ్యలో తిరుగుతూ అబద్ధపు ప్రచారాలు చేస్తూ ఓటు అడగడానికి వస్తున్నారని గుర్తు చేశారు. దేశం అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలన్నారు. అధికార అండదండలతో 10 సంవత్సరాలు బిఆర్ఎస్ నాయకులు పాలకుర్తి అభివృద్ధి ని తుంగలో తొక్కారని, ఈసారి రాయపర్తి మండలంలో మన అభ్యర్థి డా, కడియం కావ్య కు బారి మెజారిటీ అందించాలన్నారు.కష్టపడ్డ ప్రతి ఒక్కరినూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, మండల పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, వివిధ గ్రామ అధ్యక్షులు, పార్టీ ముఖ్యనాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## బలరాం నాయక్ గెలుపు కొరకు ఇంటింట ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తరంగాలు /నరసింహుల పేట**



నరసింహుల పేట మండలం రామన్నగూడెం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల లో బలరాం నాయక్ కు భారీ మెజార్టీ గెలుపు కొరకు ఇంటింట ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీఅధ్యక్షులు ఎండీ. మహబూబ్ ఖాన్, బీసీ సెల్ మండల అధ్యక్షులు గుండగని వెంకన్న, కొత్త జన్నయ్యా , జంగం యాదగిరి, మాజీ సర్పంచ్ బేతమల్ల వెంకన్న, పొదిల మల్లయ్య, శంకర్, సుధాకర్ రెడ్డి, కుదుర్ల రంగయ్య, పొదిల వెంకన్న, గోడిశాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్కూటీ ఇస్తామని చెప్పి లూటీ చేస్తున్నారు..

**-మాజీమంత్రి పువ్వాడ**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

కాంగ్రెస్ అధికారంలోకి వస్తె చదువుకుంటున్న యువతి లకు స్కూటీ లు ఇస్తామన్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే లూటీలు మొదలు పెట్టిందన్నారు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్. బి ఆర్ ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ త్రీ టౌన్ లోని 17, 27, 28, 29వ డివిజన్ల ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ వద్ద, వన్ టౌన్ పరిధిలోని డివిజన్ లో ఆధ్వర్యంలో షాదిఖానా వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఒకప్పుడు ఈ త్రీ టౌన్ ప్రాంతంలో నివాసం ఉండాలంటే గోస పడేవారు.. కానీ ఇదే త్రీ టౌన్ నేడు ఎలా ఉంది మీ కళ్లెదుటే ఉంది అని అన్నారు.ఖమ్మం నగరంలో ప్రజల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికోదిలేసిందన్నారు. 11 కిలోమీటర్ల మేర మురుగు నీటితో ఉన్న గోళ్ళపాడు ఛానల్ ను బాగు చేసింది బి ఆర్ ఎస్ ప్రభుత్వం కాదా..? ముక్కు మూసుకుని ఉండే పరిస్థితుల నుండి త్రీ టౌన్ లో ఉండటానికి ప్రజలు పోటీ పడుతున్నది వాస్తవం కాదా అని అన్నారు.ఖమ్మం నగరంలో గడచిన తొమ్మిదేళ్లలో ఏ



వేసవిలో అయినా త్రాగునీటి కి ఇబ్బందులు పడ్డారా.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి వేసవి లోని నగర ప్రజలకు త్రాగునీటి కి తీవ్ర ఇబ్బందులు ఎందుకు పడుతున్నారు.. ఇది మీ వైఫల్యం కదా అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క వాగ్ధానం కూడా అమలు చేయలేనన్నారు. కళ్యాణ లక్ష్మీ తుస్సు మన్నది.. తులం బంగారం ఏమైంది..? ప్రజలకు నగరంలో త్రాగునీరు ఏమైంది..? విద్యా నీ లాగులో తొందలు వదులుతా... కళ్ళ గుడ్లు తీసీ గోలికాయలు అడుకుంటా.. గోషి ఉడపీకుతా అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నాడు ఈ ముఖ్యమంత్రి..ఇదేనా మీరు మాట్లాడే బాషా.. ఒక మాజీ ముఖ్యమంత్రి నీ ఇలానే నా మాట్లాడేది.. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్నావు కదా హుందా తనం ఉండాలి కదా.. కనీస జ్ఞానం ఉండాలి కదా అని పేర్కొన్నారు.మోసపూరిత వాగ్దానాల కాంగ్రెస్ ను వచ్చే పార్లమెంట్ ఎన్నికలు చెంపపెట్టుగా మారాలని అన్నారు. బి ఆర్ ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వర రావు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, కార్పొరేటర్ లు కర్నాటి కృష్ణ, మక్బూల్, సరస్వతి, దాదే అమృతమ్మ, సీనియర్ నాయకుడు ఆర్ జే సి కృష్ణ, రుద్రగాని ఉపేందర్, ధనాల శ్రీకాంత్, యర్రా అప్పారావు, దడాల రఘు, మెంతుల శ్రీశైలం, నజిముద్దీన్, పరమేష్, బత్తుల మురళి, దోన్వాన్ రవి నాయక్, తిరుపయ్య, గడ్డం త్రిలోక్, గార్లపాటి సంతోష్, సత్యాల మధు, తౌసిఫ్, ముజాహిద్, ప్రసాద్ రెడ్డి, గౌతమ్ బాబా, దేవదానం, పల్లి ఉపేందర్, పారా ఉదయ్, దౌలే సాయి కిరణ్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, బూత్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారు

**-కాంగ్రెస్, బిజెపిల మాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు**
**-కెసిఆర్, నిరంజన్ రెడ్డి పాలనలోనే ప్రజలు బాగుపడ్డారు**
**-ఎన్నికల ప్రచారంలో అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్**




**తరంగాలు-వనపర్తి**

మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బిఆర్ఎస్ వనపర్తి జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ అన్నారు. మంగళ వారం వనపర్తి జిల్లా కేంద్రంలోని 30 వ వార్డులో నిర్వహించిన నాగర్ కర్నూల్ ఎంపీ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. నాడు తెలంగాణ పచ్చని పంటలతో కళకళలాడేవని, నేడు అవే పల్లెల్లో కరువు తాండవిస్తుందని, ఎక్కడ చూసినా ఎండిన పంటలు, ఎండుతున్న బోరుబావులు కనిపిస్తున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకుల పనితీరు, నేటి పాలకుల పనితీరును గుర్తించి ఓటు వేయాలని ప్రజలను కోరారు.

# సింగిల్ హ్యాండ్ కి ఓటు వేయండి

-ఆర్ఆర్ఆర్ ని గెలిపించండి
-సినీ హీరో వెంకటేష్
-కమాన్ ఖమ్మం అంటూ వెంకీమామ సందడి
-ర్యాలీలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపీ రేణుకా చౌదరి





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

అమ్మా.... అక్క... బాబూ.. తాతా... చెల్లి.... తమ్ముడూ ఈవీఎంలో మూడో నెంబర్ గుర్తుం దా...! అదేనండి మన హస్తం గుర్తు. మే 13వ తేదీ జరిగే ఎన్నికల్లో మన ఆర్ఆర్ఆర్ కి ఓటు వేసి గెలిపించండి అంటూ సినీ హీరో దగ్గుబాటి వెంకటేష్ పేర్కొన్నారు. ఖమ్మంలోని మయూరి సెంటర్ నుంచి పాత బస్టాండ్, జెడ్పీసెంటర్, పాత కలెక్టరేట్ మీదుగా ఇల్లందు క్రాస్ రోడ్ వరకు రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ రోడ్ షో నిర్వహించారు. మంత్రి పొంగులేటి, రేణుకా చౌదరి, అభ్యర్థి ఆర్ఆర్ఆర్ పాల్గొన్న రోడ్ షోలో వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...! అక్కడ భద్రాచలంలో శ్రీ రాముడు... ఇక్కడ ఖమ్మంలో రఘురాముడు... అలాంటి రఘురాముడికి ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి. అందరికీ గుర్తుం"ది...! కదా...మే 13..! ఆ రోజు ఈవీఎంలో మూడో నెంబర్ హస్తం గుర్తుకు వేయండి. ఓటు వేయడం మన బాధ్యత... మన హక్కు.... అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. ఎనీ టైం... ఎనీ సెంటర్ అంటూ వెంకీ మామ సందడి సుమారు రెండు గంటల పాటు జరిగిన రోడ్ షో ఆద్యంతం ఖమ్మం ప్రజానీకాన్ని అలరించింది. అడుగడుగునా వెంకటేష్ కు నీరా'జనం' పలికారు. అభివాదం చేస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి ఆర్ఆర్ఆర్ ను గెలిపించాలని కోరుతూ ముందుకు సాగారు. అభిమానుల ఆనందానికి అంతులేకుండా పోయింది.

# ఘనంగా జన్మదిన వేడుకలు



**తరంగాలు-తలకొండపల్లి**

ఈ రోజు తలకొండపల్లి మండలం పార్టి వర్కింగ్ ప్రెసిడెంట్ టి. చంద్రశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కల్వకుర్తి పట్టణములో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మరియు కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మా సత్యం అలాగే కల్వకుర్తి పార్టి అధ్యక్షుడు విజయ్ గౌడ్, వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ ఐజాక్ ,తాండ్ర మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య,కుప్పగాండ్ల సింగల్ విండో డైరెక్టర్ శేఖర్,మార్చాల ఎంపీటీసీ మల్లేష్,చౌదరి పల్లి సింగల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్,వెల్దండ మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,శ్రీధర్, లింగం,రమేష్, రాజశేఖర్, సతీష్,గణేష్,సుమన్, గణేష్,శ్రీను,విష్ణు, నరేష్, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# పదవో తరగతి విద్యార్థులు ఘనంగా సన్మానం



**తరంగాలు-మంచాల**

మంచాల మండలం బోడకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవో తరగతి లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత . మంచాల మండలంలో బోడకొండ పాఠశాల అగ్ర స్థానంలో నిలబెట్టిన విద్యార్థుల కు మంచాల నర్మద , BRS పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు వనపర్తి భద్రినాద్ గుప్తా, ఆధ్వర్యంలో విద్యార్థులను ఘనంగా సన్మానించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల కు గ్రామనికీ మంచి పెరు తేవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ వార్డు సభ్యులు రమేష్, మెత్య, %దీ=ా% పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు శ్రీను, రవిందర్, దశరథ, వేంకటేష్ గౌడ్, ప్రబాకర్, జీవన్, సాయి తేజ. చిన్న ఆకాశ్ లల్లు తదితరులు పాల్గొన్నారు

# తాండ్ర వినోద్ రావు విజయంతోనే ఖమ్మం అభివృద్ధి





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

వైరా ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయం కోసం మంగళవారం వైరాలో నిర్వహించిన బైక్ ర్యాలీ లో బీజేపీ, టీడీపీ, జనసేన, ఎం ఆర్ పీ ఎస్ శ్రేణులు కదం తొక్కారు. మోడీ, తాండ్ర అనుకూల నినాదాలతో వైరా హోరెత్తింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బస్తర్ మహారాజు, కాకతీయ వంశ వారసుడు మహారాజా కమలచంద్ర భంజ్ దేవ్ కాకతీయ హాజరై తన ఆత్మీయ మిత్రుడు వినోద్ రావు గెలుపు ఖమ్మం అభివృద్ధికి అత్యంత అవసరమని అన్నారు. విద్యావంతుడు, నిజాయితీపరుడు, సేవాభావం మెండుగా ఉన్న వినోద్ అన్ని వర్గాల ప్రజల కోసం ఆలోచించి మేలు చేయగల సమర్థుడని చెప్పారు. ఛత్తీస్గఢ్ లో కూడా కాంగ్రెస్ తప్పుడు వాగ్దానాలతో మోసం చేసిందని, ప్రజలు ఆ పార్టీని నమ్మితే కష్టమని అన్నారు. మోడీ మూడో సారి ప్రధాని అయితే, ఆయన సైనికుడిగా వినోద్ రావు ఎన్నో సంక్షేమ పథకాలు, నిధులు తెస్తారని చెప్పారు. దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ మహిళల కోసం మరుగుదొడ్లు అయినా కట్టించలేకపోయిందనీ, మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఇంటింటికి మరుగుదొడ్లు కట్టించడానికి పెద్దపీట వేశారని చెప్పారు. ఎన్నో పార్టీల వల్ల కాని మహిళా రిజర్వేషన్ బిల్లును మోడీ చాలా తేలిగ్గా తీసుకొచ్చారు. ఇంతకుముందు విదేశాలకు వెళ్తే మీ ప్రధానమంత్రి ఎవరు అని ప్రశ్నించేవారనీ, ఇప్పుడు ఎక్కడికి వెళ్లినా ప్రధానమంత్రిగా మోడీ ఖ్యాతి ప్రపంచవ్యాప్తమయ్యిందని అన్నారు. కరోనా సమయంలో కాంగ్రెస్ సహా అన్ని రాజకీయ పార్టీల వారికి కూడా కరోనా వ్యాక్సిన్ ఇచ్చిన ఘనత ప్రధాన మంత్రి మోడీకి దక్కుతుందన్నారు. దేశం కోసం ఆలోచించేది మోడీ మాత్రమే అని అన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ రోజుకో మాట మాట్లాడే మనిషనీ, ఏ ఉపయోగం ఉండదన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 12 వేల కోట్లతో జాతీయ రహదారులు అభివృద్ధి చేసిన ఘనత మోడీ ప్రభుత్వానిదన్నారు. కాంగ్రెస్ గ్యారంటీలను ప్రజలు నమ్మకపోవడంతో వారిని మాయ చేసేందుకు రిజర్వేషన్ల రద్దు పేరుతో నేతలు తప్పుదోవపట్టిస్తున్నారని బీజేపి అభ్యర్థి వినోద్ రావు చెప్పారు. రిజర్వేషన్లు రద్దు చేయబోనని మోడీ చెప్పారనీ గుర్తు చేసారు. ఆయుష్మాన్ భారత్ ఆవాస్ యోజన వంటి స్కీములు ప్రధానిగా మోడీ కాగానే మరింత మందికి విస్తృతంగా అందజేస్తారన్నారు. నన్ను దీవిస్తే మోడీ ని దీవించినట్లేనని వినోద్ రావు చెప్పారు. ప్రధానమంత్రి మోడీ పాలన రామరాజ్యంలో కొనసాగుతోందన్నారు. పదేళ్లలో ఖమ్మం అభివృద్ధి జరగలేదనీ, మన సమస్యలు మన అభివృద్ధి మనకు తెలుస్తాయి తప్ప పక్క ప్రాంతం వారికి ఇక్కడి సమస్యలు తెలియవన్నారు. పామ్ ఆయిల్ బోర్డు, సింగరేణి మైన్స్ లింకేజ్, రైల్వే లైన్, ఎయిర్ పోర్ట్ కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రధానమంత్రి మోడీతో పాటు ఇంకా అనేకమంది మహానుభావులను ఇక్కడ తీసుకొచ్చి ఖమ్మం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మరి ఇప్పుడే ప్రజల మధ్యలో లేకపోతే తర్వాత ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని అన్నారు.తాను సామాజిక సేవ చేసుకుంటుంటే మరింత సేవ చేయాలని ఎంపీ టికెట్ ఇచ్చి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇక్కడికి పంపించారనీ తెలిపారు.వైరాలోని శ్రీహరి హరసుత అయ్యప్ప క్షేత్రం లోని శ్రీ సాయిబాబా మందిర 15వ వార్షికోత్సవం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మోడీ మూడోసారి గెలవాలని తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి హోమం నిర్వహించగా బస్తర్ మహారాజ్ కమలచంద్ర భంజ్ దేవ్, ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు హాజరయ్యారు. సాయిబాబా వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వారికి బైక్ ర్యాలీ సందర్భంగా గజమాలతో పార్టీ శ్రేణులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి శ్యాం రాథోడ్ మండల అధ్యక్షులు భద్రయ్య, ప్రధాన కార్యదర్శి మనుబోలు వెంకట కృష్ణ, పాపకంటి నరేష్, వెంకీ యాదవ్, శ్రీను, రామారావు, తో పాటు , టిడిపి, జనసేన, ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సైనిక స్కూల్ ప్రవేశ పరీక్షలో ఎక్సలెంట్ బాషా హైస్కూల్ విద్యార్థి ఎంపిక

**-మొన్న పదవతరగతి ఫలితాలలో అగ్రగామి ఎక్సెలెంట్, సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష లో సీట్ ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ సాధించింది**

**పినపాక/తరంగాలు**

దేశ వ్యాప్తంగా ఉన్న సైనిక్ స్కూళ్లలో 6,9 వ తరగతుల్లో ప్రవేశలకు జనవరి 28 న ఆఫ్ లైన్ విధానం లో ఎన్టీఏ ఎ ఐ ఎస్ ఎస్ ఈ ఈ -2024 ప్రవేశ పరీక్ష నిర్వహించింది. గురువారం విడుదల చేసిన సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ లో గల ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ విద్యార్థి సైనిక్ స్కూల్ లో సీట్ సాధించడం గొప్ప విషయం అని పాఠశాల డైరెక్టర్ బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్ అన్నారు.. జానంపేట గ్రామానికి చెందిన రామటెంకి గౌషిక్ తేజ్ 5వ ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ లో 5వ తరగతి చదువుతూ సైనిక్ స్కూల్ లో సీట్ సాధించడం పట్ల తల్లిదండ్రులు తమ ఆనందాన్ని ఎక్సలెంట్ భాష హై స్కూల్ యాజమాన్యం తో పంచుకున్నారు.. ఉపాధ్యాయుల కృషి తో, బట్టి విధానం కాకుండా, అర్థం చేసుకొని అవగాహన చేసుకునే విధంగా పాఠాలు చెప్తారని గౌశిక్ తేజ్ తల్లిదండ్రులు అన్నారు.. ఈ సందర్భంగా ఎక్సెలెంట్ స్కూల్ డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం లో బట్టీ చదువుకు స్వస్తి చెప్తూ మొన్న పదవ తరగతి ఫలితాలలో 10/10 7గురు విద్యార్థులు సాధించారు అని, గోషిక్ తేజ్ ఉపాధ్యాయులు చెప్పింది చాలా శ్రద్ధ గా వింటాడు అని, క్రమశిక్షణ తో అన్నింట్లో చాలా చురుకుగా ఉంటాడు అని అన్నారు.ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ యాజమాన్యం విద్యార్థిని శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సెలెంట్ స్కూల్ గ్రూప్ అఫ్ చైర్మన్ యూసుఫ్ షరీఫ్, కరస్పాండెంట్ ఖాదర్, డైరెక్టర్స్ యాకుబ్ షరీఫ్, ముక్కు వెంకట నర్సారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి...

**- కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా...**

**తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //**

ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. మంగళవారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆకస్మిక తనిఖీ చేశారు .అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సరిగా బిగించనందున వెంటనే సరి చేయవలసిందిగా ఆదేశించారు. మండల ప్రజా పరిషత్ స్కూల్ సుబ్బన్నపల్లి యందు ఉన్న పోలింగ్ కేంద్రాలను, మరియు జరుగుచున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీ చేసి ఎలక్ట్రిసిటీ పనులు సరిగా లేనందున ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ ని మందలించడం జరిగింది. సత్వరమే నిబంధనలకు అనుసరించి పనులు పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది.జిల్లా పరిషత్ పాఠశాల జగన్నాథపురం నందు ఉన్న పోలింగ్ కేంద్రాలను అమ్మ ఆదర్శ పాఠశాల పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో నీటి సౌకర్యం లేదని, టాయిలెట్ లలో నీరు రావడంలేదని, మరియు అమ్మ ఆదర్శ పాఠశాల పనులు నత్తనడక సాగుతున్నందున ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ పై ఆగ్రహించారు. ఎంపీడీవో ని పర్యవేక్షిస్తూ రెండు రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.పాత గంగారం గ్రామపంచాయతీ వాగొడ్డు గుంపు గుత్తి కోయ ఆవాసమును జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ ఆవాసంలో 22 కుటుంబాలు, సుమారు 100 మంది నివసిస్తున్నారు. వారిని నీటి సౌకర్యము ఉందా అని అడగగా సోలార్ పంపు ద్వారా నీరు వస్తుందని తెలిపారు. పార్లమెంటు ఎలక్షన్లలో గుత్తి కోయ ప్రజలందరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.సీతారాంపురం గ్రామపంచాయతీ సుబ్బన్న పల్లి ఆవాసం నందు జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను( పాతూరు చెరువు) పూడికతీత పనిని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఇట్టి పనికి 150 మంది వేతనదారులు హాజరైనారు. వారితో కలెక్టర్ రోజువారి వేతనం 220 వరకు అందుతున్నట్లు వేతనదారులు తెలిపారు. అందుకు జిల్లా కలెక్టర్ ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు ఐదు గంటలు పని చేయడానికి 300 అందే విధంగా చూడమన్నారు. అదేవిధంగా 13వ తేదీన తప్పనిసరిగా వేతన దారులు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ విద్యాచందన, జిల్లా పంచాయతీ అధికారిచంద్రమౌళి, మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్, నళిని, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి, మలకపల్లి మండలం ఎంపీడీవో శ్రీమతి భారతి, మిషన్ భగీరథ ఏఈ, ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





# పార్లమెంట్ సాక్షిగా సింగరేణిని కొట్లాడి కాపాడుకున్నాం

**-బిఆర్ఎస్ అభ్యర్థి నామ**
**-కొత్తగూడెం ప్రాంత ప్రజలతో ఎంతో అనుబంధం ఉంది**
**-కొత్తగూడెం సింగరేణి హెడ్డాఫీస్, రుద్రంపూర్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో కొత్తగూడెం,**
కేంద్రంతో పోరాడి, వత్తిడి తెచ్చి సింగరేణి సంస్థను, కార్మికుల భవిష్యత్ ను కాపాడుకున్నా మని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. కొత్తగూడెం రుద్రంపూర్ 5 క్లైన్ తో పాటు సింగరేణి ప్రధాన కార్యాలయం తదితర ప్రాంతాల్లో నామ మంగళవారం విస్తృతంగా పర్యటించి, నిర్వహించిన , ఎన్నికల ప్రచారానికి అనూహ్యమైన స్పందన లభించింది. నామకు ఆప్యాయంగా సాదర స్వాగతం పలికి అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులను వ్యక్తిగతంగా కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కారు గుర్తుపై ఓటు వేసి,తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.రెండు సార్లు గెలిపించి, పార్లమెంట్ కు పంపితే ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతంతో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఉండి చదువుకుని, ఇక్కడే రోజు కూలీ మూడున్నర రూపాయలకు పనిచేసిన అనుబంధం ప్రజలతో ఉందని అన్నారు. భద్రాచలం - కొవ్వూరు రైల్వే లైన్ కోసం కేంద్రానికి 120 లేఖలు రాసిన చరిత్ర తనది అన్నారు. ఇప్పుడు గెలిపిస్తే కార్యకర్తలను, ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని నామ చెప్పారు. ఓటు కోసం వచ్చే కాంగ్రెస్ వారిని హామీలు సంగతేమిటని నిలదీయాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలతో ప్రజల్ని మోసగించిన కాంగ్రెస్ మళ్ళీ ఇప్పుడు లేనిపోని భ్రమలు కల్పించి, ఓట్లు కొల్లగొట్టాలని చూస్తుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలని, జాగ్రత్తగా ఆలోచించి ఓటు అనే వజ్రాయుదాన్ని వాడాలని కోరారు. పక్కా లోకల్ వ్యక్తినైన తనను ఎన్నుకుంటే ఏ సమయంలో ఏ కష్టమొచ్చినా ఆదుకుంటామని, అండగా ఉంటానని నామ చెప్పారు. ఈ కార్యక్రమంలో కాపు సీతామహాలక్ష్మి, వనమా రాఘవ, ఉప్పల వెంకట రమణ, స్థానిక పార్టీ నేతలు, సింగరేణి కార్మిక నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటా పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని , తనను మంచి మెజార్టీతో గెలిపించి, కేసీఆర్ కు మద్దతుగా నిలవాలని బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. కొత్తగూడెం మండలం హేమచంద్రాపురం లో నామ సమక్షంలో మంగళవారం కొంపెల్లి వెంకన్న , తరాల దాము యాదవ్, ఇందారపు రమేష్, నాగనబోయిన లింగయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్, సీపీఐ పార్టీలకు చెందిన వందమంది కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరారు. పార్టీ కండువా కప్పి వారిని నామ నాగేశ్వరరావు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రజా క్షేత్రంలో సైనికుల్లా పని చేసి, తనను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవ, ఉప్పల వెంకట రమణ, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, ఎంపీపీ బాదావత్ శాంతి, తోగరు రాజశేఖర్, తేరాల వీరభద్రం, ఎస్కె అన్వర్ పాషా, యాకూబ్,వేల్పుల దామోదర్, నవతన్,అనుదీప్, మోరే భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ బస్సు యాత్రతో వణుకు

**-ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు: ఎమ్మెల్యే**



**తరంగాలు-నల్లగొండ,**
కేసీఆర్ బస్సు యాత్రతో కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో వణుకు మొదలైంది. కేసీఆర్ పని అయిపోయింది అనుకున్న వాళ్లందరూ ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే భయపడి పోతున్నారని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి నామినేషన్ సందర్భంగా నల్లగొండ పట్టణంలోని లక్ష్మి గార్డెన్స్ లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గోదావరిని తీసుకెళ్లి కావేరిలో కలిపే కుట్రలు మోదీ నేతృత్వంలో మొదలయ్యాయి. దీన్ని ఆపాలంటే ఒక్క కేసీఆర్ తోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీలు పక్క రాష్ట్రాల ప్రయోజనాలకే పెద్ద పీట వేస్తారు. తెలంగాణ ప్రయోజనాలు ఆ పార్టీలకు పట్టవని ఆరోపించారు. అందుకే కేసీఆర్‌ను ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని గెలిపించేందుకు మోదీ సహకరించారు. ఎంపీ ఎన్నికల్లో మోదీని గెలిపించేందుకు రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నాడని విమర్శించారు. గత ఎన్నికల ఫలితాల్లోనూ వీరి కుమ్మక్కు రాజకీయాలు స్పష్టం అయ్యాయని పేర్కొన్నారు. మైనారిటీలను ఓట్ల కోసమే కాంగ్రెస్ వాడుకుంటుంది. కానీ అందరి కోసం ఆలోచించే ఏకైక వ్యక్తి కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. అందుకే ఎన్నికల్లో బీఆరెస్ అభ్యర్థుల గెలుపు కోసం అందరం కంకణం కట్టుకుని పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇంటింటికి తిరగాలి.. ప్రజలను కదిలించాలి. కాంగ్రెస్ మోసాలను వివరించాలన్నారు. రైతుబంధు ఇవాళ వచ్చిందంటే కేసీఆర్ భయమే కారణమన్నారు. మండలి ఎన్నికల్లోను గెలిపిస్తే ప్రశ్నించే గొంతుగా రాకేష్ రెడ్డి నిలుస్తాడు. నిరుద్యోగుల పక్షాన పోరాడే శక్తిగా ఉంటాడన్నారు.

## బలరాం నాయక్ అన్న గెలుపు నల్లేరు మీద నడకే

**-అను నిత్యం ఆ కుటుంబం ప్రజా సేవకే!..**
**-ఇదే ఆమె ప్రయాణం.. ఇదే ఆ కుటుంబం ప్రమాణం...ప్రతిజ్ఞ!**
**-విశ్రమించే వీలు లేదు... విరామం అంతకంటే లేదు..**
**-గత 9 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ ఉంటూ.. కష్టనష్టాలను, ఇబ్బందులను ఎదుర్కొని.. పోరాటం చేసిన నాయకులు.**
**-ఒకరు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పల్లా మాలతి రెడ్డి కాగా.**
**మరొకరు ఆమె తండ్రి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, పెద్దనాగారం స్టేజ్ మాజీ సర్పంచ్ బొబ్బ సోమి రెడ్డి.**
**-నర్సింహులపేట మండలం ఉమ్మడి పెద్ద నాగారంలోని గోపాతండా, జగ్గు తండా లలో... మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్ గెలుపు కోరుతూ... ఎన్నికల ప్రచారంలో.. గిరిజన మహిళల సోదరీమనులతో మమేకమైనా...**
**-జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పల్లా మాలతి రెడ్డి..**



**తరంగాలు / నరసింహుల పేట**
మహిళలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీని ఆహ్వానిస్తూ.. ఇటీవల డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ కి ఉమ్మడి పెద్దనాగారం (గోప తండా ,జగ్గు తండా, పెద్దనాగారం స్టేజ్, వస్రం తండా, అజ్మీరా తండా, పెద్దనాగారం) గ్రామాల్లో.. ఎంత మెజారిటీ వచ్చిందో.. అంతకంటే ఎక్కువగా.. ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ కు అధిక మెజార్టీ ఇస్తామని..హర్షం వ్యక్తం చేస్తున్న... గిరిజన మహిళలు, తండా వాసులతో.ఎన్నికల ప్రచారంలో... జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పల్లా మాలతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, పెద్దనాగారం స్టేజ్ మాజీ సర్పంచ్ బొబ్బ సోమి రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శేరి రామకృష్ణ, గొప తండా మాజీ ఉపసర్పంచ్ అజ్మీర రాజేందర్, మండల నాయకులు అశోక్ రెడ్డి, బాణాల ప్రవీణ్, చలమల్ల బాస్కర్, చలమల్ల నరేష్, కాంగ్రెస్ వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడీని మరోసారి ప్రధాని ని చేయలి



**తరంగాలు-వెల్దండ**
వెల్దండ మండలంలోని రాచూరు గ్రామంలో లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లి కేంద్రప్రభుత్వ పథకాలను,మోడీని మరోసారి ప్రధాని ని చేయవలసిన ఆవశ్యకతను గురుంచి వివరించడం జరిగింది. దీనికోసం నాగర్ కర్నూల్ బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కి ఓటు వేసి పార్లమెంటుకు పంపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తాలూకా భాజపా కన్వీనర్ యెన్నం శేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు కురిమిద్ద యాదగిరి మండల నాయకులు బాలస్వామి ,జంగయ్య, గంగాధర్ రావు, బెక్కరి సురేష్ రెడ్డి,గణేష్, ప్రేమ్ కుమార్,శంకర్, శుభాషన్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత దొర కడియం శ్రీహరి...

**-కడియం శ్రీహరి ఒక మేక వన్నె పులి...**
**-ఊసరవెల్లి కంటే తొందరగా రంగులు మార్చే వ్యక్తి కడియం...**
**-కాంగ్రెస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం నన్ను బదనం చేస్తున్నారు...**
**-నేడు జరిగే ప్రధాని మోడీ జన సభను విజయవంతం చేయాలి...**
**-వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్...**





**తరంగాలు ప్రతినిధి, హన్మకొండ**
కడియం శ్రీహరికి గతంలోనే దళిత దొర అని ప్రజలు నామకరణం చేశారని, శ్రీహరి ఒక మేక వన్నె పులి అని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. మంగళవారం గ్రేటర్ ప్రెస్ క్లబ్ లో అద్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన మీట్ ద ప్రెస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ హాజరైనారు.ఈ సమావేశంలో అరూరి మాట్లాడుతూ...గ్రేటర్ వరంగల్ మీడియా మిత్రులు మీట్ ద ప్రెస్ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. యావత్ భారత దేశం మోడీ యే మళ్ళీ ప్రధాని కావాలని కోరుకుంటున్నారని చెప్పారు. 13 తేదిన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వుకు ఓటు వేస్తామని ప్రజలు డిసైడ్ అయ్యారన్నారు.బుధవారం (నేడు) జరిగే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన సభకి ప్రజలు, బిజెపి కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఉదయం 10:00 గంటలకు ప్రజలు, కార్యకర్తలు సభ ప్రాంగణానికి చేరుకొవాలాన్నారు.వరంగల్ పార్లమెంటు ప్రజలు నన్ను ఆశీర్వదిస్తే మోడీ సహకారంతో వరంగల్ పార్లమెంట్ నీ అభివృద్ధి చేస్తానన్నారు.కేంద్రంలో గెలిచేది మోడీ... ఇక్కడ గెలిచేది అరూరి అని అన్నారు.

**కడియం శ్రీహరి చరిత్ర అందరికీ తెలియాలి**
ఊసరవెల్లి కంటే తొందరగా రంగులు మార్చే వ్యక్తి కడియం శ్రీహరి అని, కడియం శ్రీహరి ఉపాధ్యాయుడిగా ఉండి రాజీనామా చేసిన అనంతరం మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారనీ తెలిపారు కడియం శ్రీహరి 1994 లో నాకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించండి అని అడిగిన విషయం మర్చిపోయావా అన్నారు. శ్రీహరి కి ఎలాంటి ఆస్తులు లేకుంటే ఇంద్రభవనం లాంటి ఇండ్లు ఎక్కడివి అని ప్రశ్నించారు...? ఇక్కడ ఎంపి అభ్యర్థి కడియం శ్రీహరి నా.... అయినా కూతురు కావ్య నా అని,కడియం కావ్య భర్త పేరు నజిరుద్దిన్...వాళ్ల స్వస్థలం గుంటూరు అని,నేను పక్క లోకల్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిడ్డ ను అని అన్నారు.కడియం శ్రీహరి 20 సంవత్సరాలు మంత్రిగా ఉండి వరంగల్ జిల్లా అభివృద్ధి చెందలేదు అని చెప్పడం విడ్డూరంగా ఉంది అని అన్నారు.మంత్రిగా ఉండి అభివృద్ధి చెయ్యాలేని వాడివి ఇప్పుడు ఎలా చేస్తావో చెప్పాలన్నారు.కడియం శ్రీహరి నీకు దమ్ము, దైర్యం ఉంటే నేను ఎక్కడ కబ్జా చేశానో నిరుపించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు కొండా సురేఖ కు టిక్కెట్ రాకుండా చేసింది నువ్వు కదా ...? అని ప్రశ్నించారు.తాటికొండ రాజయ్య ను అనేక ఇబ్బందులు పెట్టి లేనిపోని ఆరోపణలు అంటాకట్టి రాజకీయంగా బదనం చేసింది నువ్వు కదా అని ప్రశ్నించారు..? నేను మూడో సారి గెలిస్తే బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిని అవుతాను అని నన్ను ఓడించడం కోసం కుట్రలు చేసింది నువ్వు కదా అని ప్రశ్నించారు..?కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయ లబ్ధి కోసం నన్ను బదనం చేస్తున్నారని, ఓటమి భయంతోనే రేవంత్ రెడ్డి ఓరుగల్లులో మూడు సార్లు ప్రచారానికి వచ్చారని అన్నారు.
రేవంత్ రెడ్డి ఇంకా ఎన్ని సార్లు వచ్చి ప్రచారం చేసిన నా గెలుపు ను ఆపలేరు అన్నారు.

**-అభివృద్ధి పనులను మీ ముందు ఉంచుతున్నా..**
మామునూరు ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణ చేస్తాను. వరంగల్ ను ఐటీ హాబ్ గా మారుస్తాను. పాలకుర్తి నియోజకవర్గంలో కోడకండ్ల లో మినీ టెక్స్ టైల్ పార్క్ పనులు పూర్తి చేయిస్తాను. కాజీపేట నుండి భూపాలపల్లి కి నూతన రైల్వే లైన్ తెస్తాను. మన పార్లమెంట్ లో వ్యవసాయ అనుసంధానంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషి చేస్తాను. ఆసియా ఖండం లోనే రెండవ అతి పెద్ద వ్యవసాయ మార్కెట్ ఎనుమాములను ఆధునీకరణ చేస్తా. గతంలో ఎవరు చేయని అభివృద్ధి నేను చేసి చూపిస్తాను. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి సదయ్య, కోశాధికారి అమర్, జర్నలిస్టు సంఘాల నేతలు మధు, బీఆర్ లెనిన్, దయాసాగర్, గడ్డం రాజిరెడ్డి, మెండు రవీందర్.వివిధ పత్రికలు, ఛానళ్ల ప్రతినిధులు పాల్గొన్నారు..

## పవన్‌తో సెల్ఫీల కోసం పోటీ

**-అభిమానుల తాకిడితో పవన్ కాలికి గాయం**



**తరంగాలు-అమరావతి,**
ఏపీలో సార్వత్రిక ఎన్నికలకు ఇంకా 5 రోజుల సమయమే ఉండటంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విస్తృత్తంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఏపీలో రికార్డు స్థాయిలో ఎండలు ఉన్నప్పటికీ జనసేనాని ప్రచారంలో దూసుకెళ్తునే ఉన్నారు. సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాజమండ్రి, అనకాపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సభలో పవన్ కళ్యాణ్ కూడా పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో విశ్రాంతి లేకుండా పవన్ ఎన్నికల ప్రచారాల్లో పాల్గొంటున్నారు. అయితే అభిమానులు సెల్ఫీలు దిగే సమయంలో పవన్ కళ్యాణ్ కాలి బొటన వేలికి గాయం అయినట్లు తెలుస్తోంది. రేణిగుంట విమానాశ్రయానికి కాలికి కట్టుతో పాటే పవన్ వచ్చారు. ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. నిన్న అనకాపల్లి ఎన్నికల ప్రచార సభలోనే జనసేనాని కాలికి గాయం అయినట్లు సమాచారం. పవన్ కళ్యాణ్‌ను కలిసేందుకు జనసేన అభిమానులు, కూటమి నాయకులు సెల్ఫీల కోసం ఎగబడ్డారు. ఆ సమయంలోనే కాలి వేలికి గాయం అయిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రధాని నరేంద్రమోదీ సభ కావడంతో పవన్ వ్యక్తిగత భద్రత సిబ్బందిలేని సమయంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. కాలి వేలికి కట్టుతోనే నేడు తిరుపతిలో టీడీపీ అధినేత చంద్రబాబుతో కలిసి ఎన్నికల ప్రచార సభల్లో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. జనసేనాని కాలికి గాయం కావడంతో కూటమి నేతలు, ఆయన వీరాభిమానులు ఆందోళన చెందుతున్నారు.

# ఖమ్మం జిల్లా అభివృద్ధి నామ బి ఆర్ ఎస్ కె సాధ్యం




**తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //**

-ప్రజలతో ఏకం కావాలి
-గడప గడపకు వెళ్లి ఓట్లు అడగాలి
-మీ రైతు బిడ్డను కాపాడుకోవాలి
-నామను గెలిపించు కోవాలంటూ కళ్ల నీళ్లు పెట్టుకున్న మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు
-కొత్తగూడెం లో జరిగిన బూత్ స్థాయి నేతల సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు,
-మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

**కొత్తగూడెం,**

: అతి తక్కువ సమయం ఉన్నందున కార్యకర్తలు బూత్ లేవలే లక్ష్యం గా ప్రజా క్షేత్రంలో ప్రజలతో మమేకమై పని చేయాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం లో ముఖ్య కార్యకర్తలు, బూతు లెవల్ కమిటీ సభ్యులుతో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గడప గడపకు వెళ్లి తలుపు తట్టి ఓటర్లను కలిసి ఓట్లు అడగాలని కార్యకర్తలను కోరారు. ఈ జిల్లా రైతు బిడ్డను కడుపులో పెట్టుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత మీ అందరిపైనా ఉందని పేర్కొన్నారు. మీ బిడ్డగా ఆశీర్వదించి, పార్లమెంట్ కు పంపిస్తే మరింత అభివృద్ధి చేసి, తలలో నాలుకగా ఉంటానని చెప్పారు. ఓటు అనే ఆయుధాన్ని సరిగా వినియోగించాలని కోరారు. పిలిస్తే పలికే తనకు ఓటు వేసి దీవించాలని నామ అన్నారు.కాంగ్రెస్ ను హామీలపై నిలదీసి, తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అందరికి ఎల్లవేలలా అందుబాటులో ఉండే నామ నాగేశ్వరరావు ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి భుజస్కందాలపైనే ఉందని అన్నారు. ఎంతో అభివృద్ధి చేసిన తనను ఓడించారని, కనీసం ఇప్పుడైనా మళ్లీ ఆ తప్పు చేయకుండా నామ నాగేశ్వరరావు ను గెలిపించుకోవాలంటూ కళ్లనీళ్ల పర్యంతమయ్యారు. నామ ను గెలిపించుకుని, మరింత అభివృద్ధి కి అవకాశం ఇద్దామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ కొత్తగూడెం ఇంచార్జి ఉప్పల వెంకట రమణ, వనమా రాఘవ, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, జెట్పీటీసీ, ఎం.పి.టి.సిలు ,బి.ఆర్.ఎస్ బూత్ స్థాయి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడియం ద్రోహి...! ఆరూరి మోసకారి...!!




**-అబద్దాల హామీల మీద ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంపై సమరం పూరించిన బీఆర్ఎస్**
**-వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీదే**
**-50వేల మెజార్టీతో బీఆర్ఎస్ గెలవబోతుంది...**
**-కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయింది...**
**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**

బీఆర్ఎస్ పార్టీకి మోసం చేసిన కడియం శ్రీహరి ద్రోహి....ఆరూరి రమేష్ పెద్ద మోసకారి అని,వరంగల్ పార్లమెంట్ లో గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ధీమా వ్యక్తంచేశారు.మంగళవారం వర్ధన్నపేట నియోజకవర్గం ఐనవోలు మండల పరిధిలోని పంతిని, కక్కిరాలపల్లి, నందనం, రాంనగర్, ఒంటిమామిడిపల్లి, ఐనవోలు, పున్నేలు గ్రామాలతో పాటు వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తి, వర్ధన్నపేట మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి, బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, వరంగల్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్, మాజీ శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ..మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలను అడుగడుగునా నిలదీయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అసమర్థతతోనే రాష్ట్రంలో కరువు వచ్చిందని గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చెరువులు మత్తడి దూకినాయని అన్నారు.అబద్దాల హామీల మీద..అసత్యాల పునాదుల మీద ఏర్పడ్డ ఈ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ చర్చ పెట్టాలన్నారు. ఈ కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని, మన వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డా.మారేపల్లి సుధీర్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ లో రెండు పిల్లర్లు పాడైతే వాటిని మరమ్మతులు చేయాల్సింది పోయి నీరు మొత్తం సముద్రంలోకి విడిచి పెట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై జనంలో నమ్మకం పోయిందని,కాంగ్రెస్ పార్టీ చెప్పిన అబద్ధపు హామీలను ప్రజలు నమ్మి మోసపోయారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని అనవసరంగా గెలిపించామని తల పట్టుకుంటున్నారని తెలిపారు .కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలకు భ్రమలు తొలగిపోయాయి. కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పిటిసి మార్గం బిక్షపతి, వైస్ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మి సోమయ్య, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోమండ్ల ఎలెందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి అభ్యర్థి సునీతా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం.

**తరంగాలు-కుత్బుల్లాపూర్**



కుత్బుల్లాపూర్ ఇండియా కూటమి అభ్యర్థి, వామపక్షాలు, టీజేయసి బలపర్చిన మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి ని గెలుపును ఆకాంక్షిస్తూ నేడు షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ కార్యదర్శి ఉమా మహేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఎమ్ ఆర్ జి వినోదరెడ్డి విచ్చేసి మాట్లాడటం జరిగింది. ఈ సమావేశంలో అతిథిలుగా కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి నర్సింహారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్,సీపీఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, సీపీయం కార్యదర్శి సత్యం,కీలుకాని లక్ష్మణ్ లు పాల్గొని మాట్లాడటం జరిగిందిలి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి చెప్పకుండా ముస్లిం,పాకిస్తాన్ పేరిట ప్రజల మధ్య విద్వేషం పెంచుతున్నారని,రాహుల్ భారత్ జొడో పేరిట విద్వేషాన్ని తగ్గించి సోదరా భావాన్ని పెంచడానికి ప్రయత్నం చేసారని కాబట్టి ప్రజలు విద్వేషన్ పెంచే పార్టీలను ఎన్నుకుంటారా లేక సమానత్వాన్ని పెంచే పార్టీని ఎన్నుకుంటారా తెలుచుకుంటారని అన్నారు. ప్రజలు కూడా కాంగ్రెస్ ఉంటేనే విద్వేషం తగ్గితుందని,ప్రజల హక్కులు కాపడపడుతుందాని, కార్మికులు,రైతులు ప్రజలు స్వేచ్ఛగా బాటకాగల్గుతారని భావిస్తున్నారని కాంగ్రెస్సు గెలిపించుకుంటారని అన్నారు. దేశవ్యాప్తంగా మహిళల పై,రైతుల పై, దళితుల పై,మేధావుల పై బీజేపీ హయాంలో దాడులు పెరిగాయని ఏనాడు కూడా సబకా సాత్ అనే మోడీ ఏనాడు ఖండించాలేదని అలాంటి మోడీ ని బీజేపీని ఈ ఎన్నికల్లో ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ సభ్యులు స్వామి, హరినాథ్,మాజీ కౌన్సిలర్ నర్సయ్య,కోశాధికారి సదానంద్,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్ ,మునిసిపల్ అధ్యక్షుడు రాములు బాచూపల్లి మండల కార్యదర్శ శ్రీనివాస్,సీపీఎం

# గొర్రెల కాపరులను ఆదుకుంటాం

**-రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి**



**తరంగాలు-పెద్దమందడి**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో సోమవారం కురిసిన అకాల వర్షం తో గొల్ల బుడ్డన్న, టంకరి రమేష్ కు చెందిన గొర్రెల మందపై పిడుగు పడటంతో 48 గొర్రెలు మృతి చెందాయి. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రకృతి పరంగా జరిగిన ప్రమాదంతో గొర్రెల కాపరులు జీవనోపాధి కోల్పోవాల్సి వచ్చిందని అన్నారు. బాధితులకు ప్రభుత్వం నుండి పరిహారం ఇప్పించి ఆదుకుంటామని అన్నారు. ఘటనా స్థలం నుండే అధికారులకు జి. చిన్నారెడ్డి ఫోన్ చేసి మాట్లాడారు. బాధితుల కోరిక మేరకు గొర్రె పిల్లలను ఇప్పించే విషయంలో ఎన్నికల కోడ్ అనంతరం అధికారులతో మాట్లాడి ప్రభుత్వం తరఫున సహాయం చేస్తామన్నారు. పరామర్శించిన వారిలో చిన్నారెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు తిమ్మప్ప, ఐ సత్య రెడ్డి, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాచారం లో సీపీఐ (ఎం) ప్రచారం



**తరంగాలు-యాచారం**

యాచారం మండలపరధిలోని నక్కర్త- మేడిపల్లి, నానక్ నగర్ చింతపట్ల గ్రామాల్లో యాచారం మండల పార్టీ కార్యదర్శి ఆధ్వర్యంలో సీపీఐ( ఎం) పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహింగిర్ గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భువనగిరి సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేస్తున్న కామ్రేడ్ ఎండి. జహంగీర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో స్థానిక సీపీఐ( ఎం) గ్రామ కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల పార్టీ కాంగ్రెస్

**-రైతుల ఖాతాలోకి రైతుబంధు నిధులు**
**-ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ**
**-రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి**



**తరంగాలు-పెద్దమందడి**

కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ అని, రైతుబంధు నిధులు సోమవారం నుండి రైతుల ఖాతాలో జమ అవుతున్నాయని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని గ్రామాలలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉన్నారని రైతుబంధు పై విపక్ష పార్టీలు రకరకాలుగా ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతున్నారని, వీటిని అన్నిటిని పటాపంచలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నుండి రైతుల ఖాతాలో జమ చేయడం మొదలైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేశామన్నారు. ఆగస్టు 15లోపు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, మహా లక్ష్మీ పథకాన్ని ఎన్నికల కోడ్ ముగియగానే తమ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రజలందరు ఆశీర్వదించి మల్లు రవిని పార్లమెంట్‌కు పంపితే కేంద్రం నుంచి నిధులు తెచ్చి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

# నిఖిల్ సరసన సంయుక్తా మీనన్



సినిమా సినిమాకు కొత్తదనంతో కూడిన కథలను ఎంపిక చేసుకుంటూ హిట్స్‌ను ఖాతాలో వేసుకుంటు న్నాడు టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ. ఈ యంగ్ యాక్టర్ తొలిసారి నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం స్వయంభు. ఈ మూవీలో మలయాళ బ్యూటీ సంయుక్తామీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా చాలా రోజుల తర్వాత షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి ఆసక్తికర అప్‌డేట్ అందించింది నిఖిల్ అండ్ మేకర్స్ టీం. స్వయంభు టీం.. ఒక పురాతన కాలం బ్యాక్‌డ్రాప్‌లో సాగే యుద్ధ ఎపిసోడ్‌ను భారీ స్థాయిలో చిత్రీకరిస్తోంది. 12 రోజులపాటు జరుగనున్న ఈ షెడ్యూల్‌ను రూ.8 కోట్ల భారీ బ్జడెట్‌తో షూట్ చేస్తున్నారు. నిఖిల్ యాక్షన్, స్టంట్స్‌తో సాగే ఈ సీక్వెన్స్ అద్భుతంగా ఉండబోతుందని మేకర్స్ ట్వీట్ చేశారు. తాజా అప్‌డేట్‌తో సినిమా స్టన్నింగ్‌గా గూస్‌బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని అర్థమవుతోంది.

స్వయంభు చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ నిఖీల్ కెరీర్‌లో అత్యంత భారీ బ్జడెట్‌తో వస్తోంది. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రానికి మనోజ్ పరమహంస సినిమాటోగ్రాఫర్.. కాగా కేజీఎఫ్ ఫేం రవి బస్రూర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నాడు. స్వయంభులో నిఖిల్ యుద్ధ వీరుడిగా ఇదివరకెన్నడూ కనిపించని సర్‌ప్రైజింగ్ లుక్‌లో మెరువబోతున్నాడు.



# మన్మధుడు అన్ను మళ్లీ వస్తోంది

నాగార్జున పక్కన 'మన్మధుడు' సినిమాలో చేసిన అన్షు గుర్తున్నారు కదా, ఆమె చాలా సంవత్సరాల విరామం తరువాత ఇప్పుడు ఒక తెలుగు సినిమా ఒప్పుకున్నట్టుగా తెలిసింది. నక్కిన త్రినాధరావు దర్శకత్వంలో సందీప్ కిషన్ కథానాయకుడిగా ప్రారంభం అయిన ఈ సినిమాలో రావు రమేష్ కి జోడీగా అన్షు నటిస్తున్నట్టుగా తెలిసింది. దర్శకుడు నక్కిన త్రినాధరావు, రచయిత బెజవాడ ప్రసన్న కుమార్, సందీప్ కిషన్ కథానాయకుడిగా ఎస్.కె.30 సినిమా కొన్ని రోజుల క్రితం అధికారికంగా ప్రారంభం అయిన సంగతి తెలిసిందే. రాజేష్ దండా నిర్మిస్తున్న ఈ సినిమాలో ఇద్దరు కథానాయికలు వున్నారని తెలిసింది. ఇందులో సందీప్ కిషన్ పక్కన ఒక కథానాయిక కోసం చిత్ర నిర్వాహకులు ఒక కొత్తమ్మాయిని వెతుకుతున్నట్టుగా తెలిసింది. అయితే ఇంకో అమ్మాయి కోసం ముందుగా ఈ చిత్ర నిర్వాహకులు ప్రియమణిని అడిగినట్టుగా తెలిసింది. అయితే ఆమె చాలా బిజీగా ఉండటం వలన ఈ సినిమా కోసం తన తేదీలు కేటాయించలేకపోతున్నట్టుగా తెలిసింది. అయితే ఇప్పుడు చిత్ర నిర్వాహకులు 'మన్మధుడు' లో నాగార్జున పక్కన చేసిన అన్షు కి కథ చెప్పారని, ఆమెకి కథ బాగా నచ్చి ఈ సినిమా చెయ్యడానికి ఒప్పుకుందని ఒక వార్త నడుస్తోంది. అన్షు అప్పట్లో 'మన్మధుడు' తరువాత 'రాఘవేంద్ర' అనే సినిమాలో ప్రభాస్ పక్కన నటించింది. ఇది ప్రభాస్ కి రెండో సినిమా. ఆ తరువాత అన్షు ఇంకో రెండు సినిమాలు మాత్రమే చేసి పరిశ్రమని వీడి వెళ్లిపోయారు. తరువాత పెళ్లి చేసుకొని లండన్ లో నివాసం వుంటున్నట్టుగా తెలిసిందే. అయితే ఈమధ్యనే మళ్ళీ భారత దేశం వచ్చి నాగార్జునని, పరిశ్రమలో చాలామందిని కలిసింది అన్షు. కొంతమందికి ఇంటర్వ్యూ లు కూడా ఇచ్చింది. అలాగే ఆమె చేసినవి నాలుగు సినిమాలే అయినా, ఆమె ప్రేక్షకుల మదిలో ఉండిపోయింది. ఇప్పుడు చాలా విరామం తరువాత అన్షు ఈ తెలుగు సినిమా చెయ్యడానికి ఒప్పుకున్నారని తెలుస్తోంది. ఆమె రావు రమేష్ పక్కన నటిస్తున్నట్టుగా తెలుస్తోంది. సందీప్ కిషన్ ఈ సినిమాలో కథానాయకుడు కాగా, రావు రమేష్ కూడా ఇంకో ప్రధాన పాత్రలో కనపడతారని తెలుస్తోంది. అన్షు పాత్ర సినిమాలో హైలైట్ అని, ఆమె పాత్రకి ఎంతో ప్రాధాన్యం ఉందని తెలుస్తోంది.




# బన్నీ కెరీర్‌ను మలుపుతిప్పిన ఆర్య

## ఆర్యతో మొదలు..పుష్పతో 20 ఏళ్లు
## డైరెక్టర్ సుకుమార్‌కు శుభాకాంక్షల వెల్లువ

'ఆర్య' చిత్రం వచ్చి 20 సంవత్సరాలు. ఇది సినిమా రిలీజ్ డేట్ మాత్రమే కాదు. నా జీవితాన్ని మార్చిన క్షణమది. ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటాను' అని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు అల్లు అర్జున్, సుకుమార్ దర్శకత్వంలో ఆయన నటించిన చిత్రం 'ఆర్య'. ఆ చిత్రం బన్నీ కెరీర్‌ను మలుపు తిప్పడమే కాదు.. ఎంతోమంది లైఫ్ ఇచ్చింది. లెక్కల మాస్టర్ సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ వన్ సైడ్ లవ్‌స్టోరీ కాన్సెప్ట్‌కి యూత్ అందరూ ఫిదా అయ్యారు. ఈ చిత్రం విడుదలై మంగళవారానికి 20 ఏళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో ఎక్కడ చూసిన ఆర్య చిత్రానికి సంబంధించిన విశేషాలు హల్‌చల్ చేస్తున్నాయి. హీరో అల్లు అర్జున కూడా 'ఆర్య' రోజులను గుర్తుచేసుకుంటూ ఓ పోస్ట్ పెట్టారు. స్వీట్ మెమొరీస్ అంటూ ఆ సినిమా షూటింగ్‌కు సంబంధించిన కొన్ని ఫొటోలను పంచుకున్నారు. ప్రస్తుతం బన్నీ ట్వీట్ వైరల్ అవుతోంది. 'అల్లు అర్జున్ వల్లే 'ఆర్య' సాధ్యమైంది. ఆ ఒక్క సినిమా నా జీవితాన్ని, తన కెరీర్‌ను మార్చేసింది' అని సుకుమార్ పలు సందర్భాల్లో చెప్పిన సంగతి తెలిసిందే! వినోదరంగంలో సినిమాలు టాప్ ప్లేస్‌లో ఉంటాయని ప్రత్యేకించి చెప్పనసరం లేదు. ఇక ప్రేక్షకుల అభిరుచికి, ట్రెండ్‌కు అనుగుణంగా సినిమాలు తీయడం మాత్రం పెద్ద టాస్కులాంటిదే అని చెప్పాలి. అలాంటి టాస్కను విజయవంతంగా పూర్తి చేస్తూ.. మూవీ లవర్స్ పల్స్ పట్టుకొని వారికి కావాల్సిన వినోదాన్ని అందించే టాలెంటెడ్ డైరెక్టర్లలో టాప్‌లో ఉంటారు సుకుమార్. ప్రేమకథల్లోని కొత్త యాంగిల్‌ను చూపిస్తూ అల్లు అర్జున్ తో తెరకెక్కించిన తొలి సినిమా ఆర్య అను మెహతా, శివబాలాజీ, అల్లు అర్జున్ కాంబోలో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద టాక్ వసూళ్ల వర్షం కురిపించడమే కాదు. వన్‌సైడ్ లవ్వే రా ఎంతో బెటరూ.. అంటూ సుకుమార్ కొత్త కాన్సెప్ట్‌తో సిల్వర్ స్క్రీన్‌పై చూపించిన లవ్ స్టోరీకి తెలుగు ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. డైరెక్టర్ కమ్ రైటర్‌గా సుకుమార్ ప్రయాణానికి కూడా నేటితో 20 వసంతాలు అయింది. ఈ సందర్భంగా తమ అభిమాన దర్శకుడి సినిమాలను గుర్తు చేసుకుంటూ.. సుకుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు మూవీ లవర్స్, ఫాలోవర్లు, అభిమానులు.అల్లు అర్జున్‌తో డైరెక్టర్ కమ్ రైటర్‌గా జర్నీ షురూ చేసిన సుకుమార్.. మళ్లీ బన్నీతోనే పుష్ప ఫ్రాంఛైజీ తెరకెక్కిస్తూ గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఇమేజ్‌ను క్రియేట్ చేసుకోవడం విశేషం. పుష్ప ది రైజ్ సినిమాతో గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన లెక్కల మాస్టారు ప్రస్తుతం పుష్ప ది రూల్ తో దండయాత్ర చేసేందుకు రెడీ అవుతున్నాడని తెలిసిందే.

# ఎన్ని కోట్లు ఇచ్చిన ఆ పని చేయను.. తెగేసి చెప్పిన సాయి పల్లవి

సాయి పల్లవి.. ఈ ముద్దుగుమ్మ తక్కువ సమయంలో టాప్ హీరోయిన్ గా దూసుకుపోతుంది. మలయాళ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ చిన్నది ఇప్పుడు స్టార్ హీరోయిన్ గా రాణిస్తుంది. ఫిదా సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. తొలి సినిమాతోనే టాలీవుడ్ ప్రేక్షకులకు దగ్గరయింది ఈ చిన్నది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేస్తూ రాణిస్తుంది. తెలుగులో సాయి పల్లవికి సపరేట్ క్రేజ్ ఉంది. ఆమెను టాలీవుడ్ లో లేడీ పవర్ స్టార్ అని పిలుస్తుంటారు. టాలీవుడ్లో సాయిపల్లవి చేసిన సినిమాలన్నీ దాదాపు సూపర్ హిట్స్ గా నిలిచాయి. సాయి పల్లవి పద్దతిగా కనిపిస్తూ స్కిన్ షోకు నో చెప్తూ దూసుకుపోతుంది. అయితే సాయి పల్లవిని సంబందించిన ఓ న్యూస్ ఇప్పుడు వైరల్ అవుతుంది. అయితే సాయి పల్లవి ఇంతవరకు ఎలాంటి యాడ్స్ లో నటించలేదు. అయితే ఓ యాడ్ కోసం ఈ అమ్మడికి ఏకంగా 2 కోట్ల వరకు రెమ్యునరేషన్ అందిస్తామని ఆఫర్ చేశారట. కానీ సాయి పల్లవి మాత్రం సున్నితంగా నో చెప్పిందట. అ ఓ ఫెయిర్నెస్ క్రీమ్ కంపెనీ వాళ్ళు సాయి పల్లవితో యాడ్ షూట్ చెయ్యాలని అనుకున్నారట. ఇందుకోసం ఆమెకు రూ. 2 కోట్లు ఆఫర్ చేశారట. చర్మం రంగుకి ప్రాధాన్యత ఇవ్వకూడదు అనే ఉద్దేశంతోనే ఆ యాడ్ స్కు నో చెప్పిందట సాయి పల్లవి.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**